ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts
సంపుటి - 02 సంచిక -66 పేజీలు - 08 వెల - 06/-
బుధవారం 18 జూన్ 2025



# ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ



- ఇజ్రాయెల్ గూఢచార సంస్థ మొసాద్ ప్రధాన కార్యాలయంపై ఇరాన్ బాంబు దాడి
- గ్లిలాట్‌లోని ఇజ్రాయెల్ సైనిక ఇంటెలిజెన్స్ కాంప్లెక్స్‌పైనా క్షిపణి ప్రయోగం
- మధ్యవర్తుల ద్వారా చర్చలకు సిద్ధమంటూనే దాడులు కొనసాగిస్తున్న ఇరాన్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కెనడా పర్యటన అర్ధాంతరంగా ముగింపు

వాషింగ్టన్: **జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య మొదలైన ఘర్షణలు ఐదోరోజుకు చేరుకోవడంతో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం హుటా హుటిన కెనడా నుంచి వాషింగ్టన్ తిరిగి వచ్చారు. జీ-7 సదస్సుకు హాజర య్యేందుకు కెనడా వెళ్లిన ట్రంప్ తన పర్యటనను కుదించుకొని ఒక రోజు ముందే స్వదేశానికి చేరుకున్నారు. మిగతాది 2లో...





## 15 శాతం వృద్ధి లక్ష్యంగా
# ప్రణాళికలు సిద్ధం చేయండి

2లో

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు రాష్ట్ర సచివాలయంలో ప్రణాళిక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, జీఎస్డీపీ అంచనాలు, అభివృద్ధి సూచికలు, గ్రోత్ డ్రైవర్స్ వంటి అంశాలపై చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈ సమీక్షలో ప్రణాళిక శాఖ దృష్టి సారించాల్సిన వివిధ అంశాలపై ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. సంక్షేమానికి వనరులు లభ్యత పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలని, ఆర్థిక సుస్థిరత కోసం సేవల రంగంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సేవలపై విభిన్న మార్గాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని అన్నారు. తలసరి ఆదాయంలో ఏడాదిలోనే మెరుగైన ఫలితాలు మంచి పరిణామం అని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలకు మార్గ నిర్దేశం చేయడంలో ప్రణాళిక విభాగం కీలక పాత్ర పోషించాలని అభిప్రాయపడ్డారు.

### ప్రణాళిక శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

- సేవలరంగం అభివృద్ధితో ఆర్థిక సుస్థిరత
- గ్రామస్థాయిలో కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు
- ప్రధాన నగరాల్లో ప్లాస్టిక్ నిషేధంపై దృష్టి సారించండి
- అభివృద్ధి సూచికలు, గ్రోత్ డ్రైవర్స్ పై చర్చ

### కుప్పం మహిళ శిరీషను

ఫోన్‌లో పరామర్శించిన చంద్రబాబు.!
రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటన....
పిల్లల చదువుకు హామీ.



# చెవిరెడ్డి అరెస్టు



- విదేశాలకు పారిపోతుండగా అదుపులోకి
- లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం
- బెంగళూరు ఎయిర్‌పోర్టులో నాటకీయంగా అరెస్టు
- కేసులో 38వ నిందితునిగా చేర్చిన సిట్
- దేశం దాటిపోయేందుకు ప్రయత్నం
- బినామీ వెంకటేశ్‌నాయుడితో కలిసి పథకం!
- శ్రీలంక వెళ్లేందుకు బెంగళూరు ఎయిర్‌పోర్టుకు
- వారిద్దరినీ అరెస్టుచేసిన ఇమ్మిగ్రేషన్ అధికారులు
- నేడు విజయవాడ ఏసీబీ కోర్టుకు..

2లో

# 600 ఫోన్ల ట్యాప్

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు
- నక్సల్స్ సానుభూతిపరుల పేరుతో ట్యాప్
- జాబితాలో రేవంత్, ఈటెల, అరవింద్ , రఘునందన్ రావు
- మరోమారు విచారణకు హాజరైన ప్రభాకర్ రావు

హైదరాబాద్,**జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)** ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్న తరుణంలో ప్రధాన నిందితుడు, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచి(ఎస్ఐబీ) మాజీ ఓఎస్డీ ప్రభాకర్‌రావు మరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. నాలుగో సారి సిట్ ముందు హాజరైన ఆయనను మరింత లోతుగా విచారించేందుకు సిట్ ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే 600 మంది ఫోన్ ట్యాపింగ్ బాధితుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. ఫోన్ ట్యాపింగ్‌తో వారు ఇబ్బందులకు గురైన తీరును వివరించి.. దానిపై ప్రభాకర్‌రావు ఏం చెబుతారనే విషయాన్ని నమోదు చేయనున్నట్లు సమాచారం. మిగతాది 2లో...



## నేడు పల్నాడు జిల్లాలో జగన్ పర్యటన

పరిమిత సంఖ్యలో రావాలని పోలీసుల ఆంక్షలు



2లో

## అమరావతికి మరింత జోష్

- రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం
- 1,458 కోట్లతో ఉమ్మడి కేంద్ర సచివాలయం
- 1,329 కోట్లతో కేంద్ర ఉద్యోగుల క్వార్టర్స్ కూడా..
- ఐనవోలులో గతంలోనే 17 ఎకరాలు కేటాయింపు
- వీటికి మళ్లీ అక్కడే భూములివ్వనున్న సీఆర్‌డీఏ



2లో

గోదావరి-బనకచర్ల వివాదం

## అన్ని పార్టీల ఎంపీలతో నేడు సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు గౌరవ అతిథులుగా ఆహ్వానం
- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ ఎంపీలందరికీ లేఖలు, ఫోన్లు చేసిన ప్రభుత్వం
- ఏపీ ప్రాజెక్టు తెలంగాణ నీటి హక్కులను దెబ్బతీస్తుందని మంత్రి ఉత్తమ్ ఆందోళన

హైదరాబాద్,**జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన గోదావరి-బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై అనుసరించాల్సిన తదుపరి వ్యూహంపై చర్చించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంపీలతో సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశం నేడు సాయంత్రం 4 గంటలకు జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మిగతాది 2లో...



# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల



ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

సముద్రంలో కలిసే నీటినే వినియోగించేలా ప్లాన్

2లో

# ప్రణాళికలు సిద్ధం చేయండి

అమరావతి,**జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
గతానికంటే ఎక్కువగా ప్రణాళిక శాఖకు తాను ప్రాధాన్యమిస్తున్నట్టు చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రతి శాఖ మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళిక శాఖే బాధ్యత తీసుకోవాలన్నారు. రుణ భారం తగ్గించుకోవడం, సంక్షేమానికి వనరులు సమకూర్చుకోవడం వంటివి అత్యంత కీలక అంశాలని చంద్రబాబు వివరించారు. వనరుల సమీకరణలో రాష్ట్ర సొంత ఆదాయం, కేంద్రం నుంచి వచ్చే నిధులతో పాటు కొత్త మార్గాలను అన్వేషించాలని సూచించారు.
పెట్టుబడులను ఆకర్షించే విషయంలో ఏపీ బ్రాండ్ ప్రమోషన్ నిరంతరం జరగాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 25 కెబినెట్ సమావేశాలు, 6 ఎస్ఐబీపీ సమావేశాలు నిర్వహించి.. పెద్ద ఎత్తున పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చామని గుర్తు చేశారు. ఇక్కడితో ఆగకుండా.. ఆ ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేలా చూస్తున్నామన్నారు.

**సాంకేతికతతో సమాచార విశ్లేషణ**

కచ్చితమైన ప్రణాళికలతో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పని చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం లెక్కల్లో జాతీయ స్థాయికి మించి ఏపీ పురోగతిని సాధించిందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి జాతీయ స్థాయిలో తలసరి ఆదాయం 8.7 శాతం మేర పెరిగితే.. ఏపీ 11.89 శాతం మేర పురోగతి నమోదు చేసిందని అధికారులు వెల్లడించారు. రాష్ట్రం ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు అవసరమైన డేటా అనలిటిక్స్ కోసం టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. రాష్ట్ర, జిల్లా, మండలాలతో పాటు గ్రామ స్థాయిలో కూడా కీ-పెర్ఫామెన్స్ ఇండికేటర్లు పెడితే.. క్షేత్ర స్థాయి నుంచి పోటీతత్వం పెరుగుతుందన్నారు. 2028-29 నాటికి 15 శాతం వృద్ధి లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**అభివృద్ధి సూచికలే కీలకం**

నెలవారీ అభివృద్ధి సూచికల ద్వారా ఎప్పటికప్పుడు పనితీరును సమీక్షించుకునే అవకాశం ఉంటుందని



సీఎం చంద్రబాబు సూచించారు. దీని వల్ల ఎప్పుడైనా లోటుపాట్లు ఉంటే తక్షణం సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు. రిజర్వాయర్లు, నేలలో తేమ శాతం, భూగర్భ జలాల వివరాలు వంటివి నమోదు చేసి వివరాలు తీసుకునే బాధ్యతను ప్రణాళిక శాఖ తీసుకోవాలన్నారు. వ్యవసాయం, ఉద్యాన పంటల్లో గ్రాస్ వాల్యూ ఎడిషన్ తో పాటు సేవల రంగంలో పెట్టుబడులు పెరిగేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. విద్యుత్ కొనుగోలు ధరలు తగ్గించేందుకు ఎలాంటి ప్రత్యామ్నాయాలు ఉన్నాయనే అంశాన్ని పరిశీలించాలని సీఎం చంద్రబాబు సూచించారు. పీ-4లో బంగారు కుటుంబాలు-మార్గదర్శుల మధ్య సమన్వయం చేసుకునే ప్రక్రియను ఆగస్టు 15వ తేదీలోగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**మెరుగ్గా ప్రజాభిప్రాయ సేకరణ**

ప్రభుత్వ సేవలు, విభాగాల పనితీరు మీద నిరంతరం ప్రజాభిప్రాయం తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు ప్రభుత్వానికి చేరేలా పీపుల్ పాజిటివ్ పర్సెప్షన్ వ్యవస్థను తీర్చిదిద్దాలన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్, క్యూఆర్ కోడ్ విధానాల ద్వారా ప్రస్తుతం చేపడుతున్న అభిప్రాయ సేకరణతోపాటు.. మరిన్ని భిన్నమైన మార్గాల ద్వారా కచ్చితమైన సమాచారం రాబట్టేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా ప్రణాళిక శాఖకు చెందిన ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కుప్పం మహిళ శిరీషను ఫోన్‌లో పరామర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబు.!

చిత్తూరు జిల్లా ,కుప్పం మండలం, నారాయణపురం గ్రామంలో అప్పు తీర్చలేదని చెట్టుకు కట్టేసి అమానుషంగా వ్యవహరించిన ఘటనలో బాధితురాలు శిరీషతో సిఎం చంద్రబాబు నాయుడు మాట్లాడారు. ఫోన్‌లో మాట్లాడి శిరీషను పరామర్శించి, ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. గతంలో ఎప్పుడైనా వారి నుంచి వేధింపులు ఎదురయ్యాయా అని అడిగారు. పలు సందర్భాల్లో తమను ఇబ్బందిపెట్టారని ఆమె చెప్పారు. ఈ ఘటనలో పిల్లలు, తాను భయపడుతున్నామని ముఖ్యమంత్రికి బాధితురాలు గోడు వెళ్లబోసుకుంది. ఇటువంటి ఘటన దురదృష్టకరమని, ఇలాంటి వాటిని సహించే ప్రసక్తే లేదని సిఎం స్పష్టం చేశారు. మానవత్వం లేకుండా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చానని సిఎం అన్నారు. శిరీష పిల్లలు ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. వారిని బాగా చదివించాని సూచించారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటానని....ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. అప్పుల బాధ, ఆర్థిక ఇబ్బందులతో బిడ్డలను చదివించుకోవడానికి ఇబ్బంది పడుతున్న శిరీష పరిస్థితిని తెలుసుకున్న ముఖ్యమంత్రి...అప్పటికప్పుడు ఆమెకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. ముగ్గురు పిల్లల చదువు బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుందని శిరీషకు ఫోన్‌లో సిఎం హామీ ఇచ్చారు. ఘటన, తదనంతర పరిణామాలపై తనకు నివేదిక ఇవ్వాలని, బాధిత కుటుంబానికి అందుబాటులో ఉండి అవసరమైన సాయం పూర్తిగా అందేలా చూడాలని సియం అధికారులను ఆదేశించారు.

# గోదావరి మిగులు జలాలతో బనకచర్ల

## ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదు: రామానాయుడు

అమరావతి **జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
గోదావరి వరదల వల్ల ఎపికే ఎక్కువ నష్టం అని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసమే కేంద్రానికి లేఖ రాశాం అని అన్నారు. ఈ సందర్భంగా నిమ్మల మీడియాతో మాట్లాడుతూ.. వరదల వల్ల నష్టపోతున్న ఎపికి.. నీళ్లు ఉపయోగించుకునే హక్కుఉందని చెప్పారు. గోదావరి నీళ్లు నిరుపయోగంగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎగువ నీటి అవసరాలు తీరిన తర్వాతే బనకచర్లకు నీళ్లు వృథాగా పోతున్నాయని ఆ నీళ్లనే బనకచర్లకు వాడుకుంటాం అని తెలియజేశారు. రాజకీయ లబ్ధి కోసమే బనకచర్లపై వైసిపి విమర్శలు చేస్తుందని మండిపడ్డారు. ప్రాజెక్టుతో ఎగువ రాష్ట్రాలకు నష్టం లేదని అన్నారు. బనకచర్లపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని, ప్రాజెక్టుపై అనుమానాలు అవసరం లేదు అని నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఎగువ రాష్ట్రాలకు ఎలాంటి నష్టం లేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ ప్రాజెక్టుపై ఆయన సచివాలయంలో పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఏటా గోదావరి నుంచి 3 వేల టీఎంసీలు వృథాగా సముద్రంలోకి పోతున్నాయని ఆయన వివరించారు. 'ప్రపంచంలోనే ఒక నదిలో ఒకే సమయంలో 50 లక్షల క్యూసెక్కులు ప్రవహించే నది గోదావరి. పోలవరం వద్ద లభ్యమయ్యే గోదావరి వరద జలాలను మాత్రమే ఉపయోగించుకుంటాం. వృథాగా సముద్రంలోకి పోయే నీటిని మాత్రమే బనకచర్లకు తరలిస్తాం. ఎక్కడా నికర జలాలను వాడట్లేదని స్పష్టంగా చెబుతున్నాం. ఎగువ రాష్ట్రాలకు కేటాయించిన నీటిని వాడుకునే పరిస్థితి లేదని ఆయన వెల్లడించారు. బనకచర్ల ప్రాజెక్టుపై వాస్తవాలు ప్రజలకు తెలియాలని, దీనిపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, గత 50 ఏళ్లుగా గోదావరి నీరు వృథాగా 3000 టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తోందని, ఇందులో 200 టీఎంసీల నీరు ఉపయోగించి బనకచర్లకు తరలించాలనే ఈ ప్రాజెక్ట్ నిర్మాణ ఉద్దేశమని ఏపీ నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మూడు సెగ్మెంట్‌లుగా బనకచర్ల నిర్మాణం జరుగుతుందని, పోలవరం నుంచి ప్రకాశం బ్యారేజీ వరకు.. ప్రకాశం బ్యారేజీ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్ వరకు.. సెగ్మెంట్ 2: బొల్లాపల్లి నుంచి బనకచర్ల వరకు.. సెగ్మెంట్ 3.. ఇలా మూడు సెగ్మెంట్‌లలో నిర్మాణం జరుగుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. బనకచర్లపై వస్తున్న ఆరోపణలు కేవలం రాజకీయాల కోసమేనని, సాంకేతిక అంశాల కన్నా రాజకీయంపై దృష్టితోనే ఆరోపణలు చేస్తున్నారని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. తెలంగాణలో అంతర్గత రాజకీయాల కోసం బనకచర్లపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకు వెళుతోందని అసత్యాలు చెబుతున్నారని మండిపడ్డారు. అన్ని నియమ నిబంధనల ప్రకారమే అనుమతి తీసుకుని నిర్మాణం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీకి ఇప్పటికే ప్రాథమిక నివేదిక ఇచ్చామని చెప్పారు. ఆమోదం లేకుండా డీపీఆర్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారని, ప్రాథమిక నివేదిక ఆమోదం తెలిపాక డీపీఆర్ ఇస్తామని మంత్రి తెలిపారు. పోలవరం, బనకచర్ల అనుమతులు నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయని మరోసారి స్పష్టం చేశారు. ఏపీ జలదోపిడీ అని విమర్శలు చేస్తున్నారని, వరద జలాలు ఉపయోగించు కోవడం తమ హక్కు అని, దిగువ రాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ఎగువ రాష్ట్రాల ప్రయోజనాలు... నీటి అవసరాలు తీరాక మాత్రమే వరద జలాలు ఉపయోగిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఏ రాష్ట్రానికి ఎలాంటి నష్టం లేదని, ప్రతి ఏడాది 3వేల టీఎంసీల నీరు సముద్రంలోకి పోతోందన్నారు. ఒక ఏడాది 7 వేల టీఎంసీల నీరు సముద్రంలోకి వృథాగా పోయిందన్నారు. ఇంకా వర్షాకాలం పూర్తిగా రాకుండానే సముద్రంలోకి నీరు వృథాగా పోతోందని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ప్రాజెక్టులకు సరైన అనుమతి తీసుకోలేదని ఆరోపించారు. పూర్తయిన ప్రాజెక్టులకే అనుమతి లేదని, ఇంకా ప్రారంభ దశలో ఉన్న ప్రాజెక్టుల అనుమతిపై మాట్లాడుతున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాజెక్టును ఆపాలన్న దురుద్దేశం తమకు లేదని... సీఎం చంద్రబాబుకు అసలే లేదని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు. సీతారాం సాగర్ లిఫ్ట్‌కు కూడా మొన్ననే అనుమతి వచ్చిందని, కానీ 75 శాతం పనులు పూర్తయ్యాయని అన్నారు.దేవాదుల ఎత్తి పోతల పథకంతో పాటు చాలా ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారని, బీమా ఎత్తిపోతల పథకానికి కూడా సహకారం అందించారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఎస్సార్ఎస్పీతో పాటు అనేక ప్రాజెక్టులకు చంద్రబాబు సహకరించారన్నారు. ఈ విషయాన్ని తెలంగాణా ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు. దిగువ రాష్ట్రాలకు ఉన్న హక్కుల ప్రకారం చంద్రబాబు కొన్ని ప్రాజెక్టుల విషయంలో అభిప్రాయం చెప్పారు తప్ప అడ్డుకోవాలని కాదని అన్నారు. అపెక్స్‌లో ఇరు రాష్ట్రాల సీఎంల మాటలు మినిట్స్ రూపంలో ఉన్నాయన్నారు. రెండు రాష్ట్రాలు ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో ఉండాలని చంద్రబాబు చెప్పారని మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యానించారు.

# చెవిరెడ్డి అరెస్టు

అమరావతి, బెంగళూరు,**జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
రూ.వేల కోట్ల మద్యం కుంభకోణంలో మరో కీలక సూత్రధారి, మాజీ సీఎం జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు, వైసీపీ నేత చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని సిట్ అధికారులు అరెస్టు చేశారు. విదేశాలకు పరారవుతుండగా చెవిరెడ్డిని అత్యంత నాటకీయంగా బెంగళూరు విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విజయవాడకు తరలించారు. బుధవారం ఏసీబీ కోర్టులో వైసీపీ నేతను ప్రవేశపెట్టనున్నారు. లిక్కర్ కేసు దర్యాప్తులో భాగంగా ఒక్కొక్క అనుమానితుడిని పిలిచి సిట్ అధికారులు విచారించడంతో మద్యం ముడుపులతో చెవిరెడ్డికి ఉన్న లింకులు బయటికొచ్చాయి. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని కేసులో 38వ నిందితునిగా చేర్చారు. దీంతో అరెస్టు తప్పదని భావించిన ఆయన, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారి అయిన తన మిత్రుడు, బినామీ వెంకటేశ్‌నాయుడుతో కలిసి పక్కా పథకం రచించారు. ఇద్దరూ విదేశాలకు పరారయ్యేందుకు సిద్ధమయ్యారు. ముందు శ్రీలంకకు వెళ్లి అటు నుంచి ఇతర దేశాలకు వెళ్లిపోయేందుకు రహస్యంగా ఏర్పాట్లు చేసుకున్నారు. ముందే ఈ విషయం పసిగట్టిన సిట్ అధికారులు చెవిరెడ్డి, వెంకటేశ్‌నాయుడులపై ఎల్‌వోసీ (లుకౌట్ నోటీసు) జారీ చేసింది. ఈ విషయం తెలియని చెవిరెడ్డి, వెంకటేశ్‌నాయుడు తమ పథకంలో భాగంగా మంగళవారం బెంగళూరు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఇమ్మిగ్రేషన్ అధికారులు ఎయిర్‌పోర్టులోనే వారిద్దరినీ నిర్బంధించి ఏపీ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సిట్ అధికారుల బృందం బెంగళూరుకు చేరుకుని ఇద్దరినీ అదుపులోకి తీసుకుంది.గత ఎన్నికల్లో తన అభ్యర్థులను గెలిపించుకోవడానికి అప్పటి అధికార వైసీపీ మద్యం ముడుపులను వాడినట్టు సిట్ గుర్తించింది. ఎన్నికల సందర్భంగా రూ.ఎనిమిది కోట్లు ప్రకాశం జిల్లాలోని ఒక అసెంబ్లీ అభ్యర్థికి ఇచ్చేందుకు తీసుకెళుతుండగా ఈసీ పట్టుకుంది. అప్పట్లో ఆ డబ్బులను సీజ్ చేసిన తహశీల్దారు మొదలుకొని చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి వాహన డ్రైవర్, గన్‌మ్యాన్, వ్యక్తిగత సహాయకుడి వరకు అందరినీ పిలిపించి సిట్ అధికారులు ప్రశ్నించారు. ఆ రూ.8 కోట్లు తనవంటూ అప్పట్లో చెవిరెడ్డి మిత్రుడు, బినామీ వెంకటేశ్ నాయుడు ఆధారాలు చూపించి వెనక్కు తీసేసుకున్నారు. అవి లిక్కర్ ముడుపులేనని తాజాగా తేలడంతో వెంకటేశ్‌నాయుడిని సిట్ విచారించింది. ఆయనను ఈ కేసులో 34వ నిందితునిగా చేర్చింది. 2024 సార్వత్రిక ఎన్నికలకు కొన్ని నెలల ముందు, కోడ్ రాష్ట్రంలో అమలులోఉండగా రాజ్ కసిరెడ్డి (ఏ1) నుంచి సుమారు రూ.285కోట్ల వరకూ పలు దఫాలుగా, పలు ప్రాంతాలనుంచి చెవిరెడ్డి తీసుకుని ఐదుచోట్ల నిల్వ చేశారని సిట్ గుర్తించింది. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత పలువురు వైసీపీ అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల కోసం ఆ డబ్బులు పంచినట్లు తేలింది. ఒంగోలు ఎంపీ అభ్యర్థిగా తన కోసమూ ఆ ముడుపులు ఖర్చుచేసిన భాస్కర్ రెడ్డి, తన కుమారుడు మోహిత్‌రెడ్డి కోసం చంద్రగిరిలోనూ వాటిని ఖర్చు చేసినట్టు సిట్ ఆధారాలు సేకరించింది. చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మోహిత్ రెడ్డితోపాటు ఆరుగురిని ఇటీవల నిందితులుగా చేర్చి, కోర్టులో వారిపై మెమో దాఖలుచేసింది.

# 600 ఫోన్ల ట్యాప్

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. సాధారణ ఎన్నికల సమయంలో నవంబర్ 15న పెద్ద ఎత్తున ట్యాపింగ్ జరిగినట్లు పోలీసులు గుర్తించారు. నవంబర్ 15న 600 మంది ఫోన్లను ప్రభాకర్ రావు టీమ్ ట్యాప్ చేసినట్లు గుర్తించారు. సాధారణ ఎన్నికల సమయంలో ప్రణీత అండ్ టీమ్ పెద్ద ఎత్తున ట్యాపింగ్‌కు పాల్పడినట్లు బయటపడింది. ఒకే రోజు 600 ఫోన్‌లను ప్రభాకర్ రావు ట్యాప్ చేశారు. మావోయిస్టుల పేరు చెప్పి ట్యాపింగ్‌కు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టులకు సహకారం అందిస్తున్నారని మావోయిస్టుల సానుభూతిపరుల పేర్లతో ట్యాపింగ్ చేసినట్లు గుర్తించారు. రివ్యూ కమిటీకి మావోయిస్టుల పేర్ల మీద నెంబర్లను ప్రభాకర్ రావు ఇచ్చినట్లు తేలింది. సాధారణ ఎన్నికల్లో మావోయిస్టులు యాక్టివ్ అయ్యారని కమిటీకి ప్రభాకర్ రావు చెప్పినట్లు సమాచారం. మావోయిస్టుల పేరుతో అధికార, ప్రతిపక్ష, వ్యాపార రంగానికి చెందిన వారితో పాటు జర్నలిస్టుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రతిపక్ష కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు కీలక నాయకుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయి. రేవంత్ రెడ్డి, ఈటెల రాజేందర్, అరవింద్ , రఘునందన్ రావు ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు గుర్తించారు. అప్పటి బీఆర్ఎస్ అధికారపక్ష నాయకులు, ఎమ్మెల్యేల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేశారు. ట్యాపింగ్ కోసం ప్రభాకర్ రావు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. శ్రవణ్ రావు ద్వారా సమాచారం తెప్పించుకొని ప్రణీతరావుకు ప్రభాకర్ రావు ఇచ్చేవారని తేలింది. ట్యాపింగ్ ద్వారా వచ్చిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు భుజంగరావుకు ప్రణీత్ ఇచ్చారని... భుజంగరావు నేరుగా బీఆర్ఎస్ నేతలకు ఫోన్ చేసి స్థితిగతులను ఎప్పటికప్పుడు వివరించినట్లు పోలీసులు గుర్తించారు. ప్రతిపక్ష నాయకుల వైపు ఎవరైనా వెళ్తుంటే వెంటనే అధికారపక్ష నేతలకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు భుజంగరావు. ప్రతిపక్ష పార్టీలకు ఆర్థిక సాయం చేస్తున్న వారిపై నిఘా పెట్టి పోలీసులతో దాడులు చేయించారు. వ్యాపారవేత్తలపై దాడుల కోసం టాస్క్ ఫోర్స్ ఓఎస్డీ రాధా కిషన్ రావును ప్రభాకర్ రావు ఉపయోగించుకున్నట్లు సమాచారం. డబ్బులు ఎవరైనా తీసుకువెళుతుంటే వెంటనే ట్యాప్ చేసి మరీ అధికారులు పట్టుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

## గోదావరి-బనకచర్ల వివాదం

# అన్ని పార్టీల ఎంపీలతో నేడు సీఎం రేవంత్ రెడ్డి కీలక భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కీలక భేటీకి రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లను గౌరవ అతిథులుగా ఆహ్వానించినట్లు మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన పార్టీలకు చెందిన లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఆహ్వానాలు పంపామని, కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల ఎంపీలకు వ్యక్తిగతంగా ఫోన్లు చేసి సమావేశానికి రావాల్సిందిగా కోరినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, "ట్రైబ్యునల్ తీర్పులకు, చట్టాలకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టును చేపట్టాలని చూస్తోంది. ఈ విషయంపై మేము ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మా అభ్యంతరాలను తెలియజేశాం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నేను కూడా కేంద్రానికి లేఖలు రాశాం. కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌ను కూడా కలిసి ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణ ప్రజల నీటి హక్కులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వివరించాం" అని తెలిపారు.
ప్రస్తుతం కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద ఉన్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన ప్రీఫీజబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్రాన్ని కోరినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గుర్తుచేశారు. "ఈ ప్రాజెక్టు తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తుంది. ఈ అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని, భవిష్యత్ కార్యాచరణను రూపొందించేందుకుగాను ఎంపీలందరి అభిప్రాయాలను తీసుకోవాలని నిర్ణయించాం. అందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశాం" అని ఆయన స్పష్టం చేశారు.

# ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ

(మొదటి పేజీ తరువాయి)

'మధ్యప్రాచ్యంలో జరుగు తున్న పరిణామాల దృష్ట్యా ప్రపంచ నేతల సమావేశం నుంచి ట్రంప్ తిరిగి వచ్చారు' అని శ్వేతసౌధం తెలిపింది. అధ్యక్ష భవనంలోని సిట్యుయేషన్ గదిలో సిద్ధంగా ఉండాలని ట్రంప్ తన జాతీయ భద్రతా బృందాన్ని ఆదేశించారంటూ వార్తలు వచ్చాయి. సంక్షోభాల సమయంలో అమెరికా ఇంటెలిజెన్స్, జాతీయ భద్రతా బృందం ఈ గదిలో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటుంది.'కెనడా నుంచి నేను వాషింగ్టన్‌కు తిరిగి రావడానికి, కాల్పుల విరమణకు ఏం సంబంధం లేదు. దాని కంటే పెద్ద పనే ఉంది. వేచి చూడండి' అని ట్రంప్ విలేకరులను ఉరిస్తూ చెప్పారు. ఇదిలావుండగా కెనడాలో ట్రంప్ ఇరాన్ ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ రాజధాని టెహ్రాన్‌ను తక్షణమే ఖాళీ చేయాలని సూచించారు. అమెరికాతో అణు ఒప్పందంపై ఇరాన్ సంతకం చేసి ఉండాల్సిందని పునరుద్ఘాటించారు. ట్రంప్ తన సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో ఓ పోస్ట్ పెడుతూ 'అణు ఒప్పందంపై సంతకం చేయాలని నేను ఇరాన్‌కు చెప్పాను. వారు చేసి ఉండాల్సింది. కానీ చేయలేదు. సిగ్గుచేటు. ప్రాణనష్టం జరిగింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదు. అంతా అయిపోయిందని నేను అంటున్నాను. ప్రతి ఒక్కరూ టెహరాన్‌ను ఖాళీ చేయాలి' అని హెచ్చరించారు.

**కాల్పుల విరమణ ప్రతిపాదనకు 'నో'**

ఇజ్రాయిల్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ అవకాశాలను ట్రంప్ పరిశీలిస్తున్నారని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ తెలిపారు. ముందుగా కాల్పుల విరమణ పాటించి, ఆ తర్వాత రెండు దేశాలు చర్చలు ప్రారంభించాలని ఆయన సూచించారు. అయితే కాల్పుల విరమణ ప్రతిపాదనను ట్రంప్ తోసిపుచ్చారు. మాక్రాన్‌పై ఆయన మండిపడుతూ 'నేను కాల్పుల విరమణ కోసం కృషి చేసేందుకే జీ-7 సదస్సును వీడి వాషింగ్టన్ డీసీ వెళ్లానని మాక్రాన్ పొరబాటుగా చెప్పారు. అది తప్పు. నేను వాషింగ్టన్ ఎందుకు వచ్చానో ఆయనకు తెలియదు' అని అన్నారు. కాగా ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను నివారించాలంటూ జీ-7 దేశాల అధినేతలు రూపొందించే ముసాయిదా ప్రకటనపై ట్రంప్ సంతకం చేయబోరని అమెరికా అధికారి ఒకరు సోమవారం నాడే చెప్పారు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతున్నప్పటికీ టెహ్రాన్‌తో అణు ఒప్పందం కుదుర్చు కోవాలని ట్రంప్ భావిస్తున్నారని అమెరికా రక్షణ మంత్రి హెగ్‌సేథ్ తెలిపారు. మధ్యప్రాచ్యానికి అదనపు దళాలను తరలిస్తున్నామని ఆయన చెప్పారు. అమెరికా యుద్ధ విమాన వాహక నౌక యూఎస్ఎస్ నిమిట్జ్ సోమవారమే ఆగేయాసికాకు బయలు దేరింది. ఇజ్రాయిల్ సైనిక చర్యలో అమెరికా భాగస్వామి అవుతుందా కాదా అనే విషయంపై ట్రంప్ ఏమీ మాట్లాడడం లేదు.

# అమరావతికి మరింత జోష్

● రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం

విజయవాడ/న్యూఢిల్లీ,**జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
: రాజధాని అమరావతిలో రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఉమ్మడి కేంద్ర సచివాలయం (కామన్ సెంట్రల్ సెక్రటేరియట్ -సీఎస్ఎస్), జనరల్ పూల్ రెసిడెన్షియల్ అకామిడేషన్ (జీపీఆర్ఏ) ఏర్పాటుకు ఆమోదముద్ర వేసింది. కూటమి ప్రభుత్వ చొరవతో రాజధాని నిర్మాణ పనులు ఊపందుకుంటున్న తరుణంలో ఈ శుభవార్త వినిపించింది. పెండింగ్‌లో ఉన్న ఈ రెండు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను రూ.2,787 కోట్ల వ్యయంతో నిర్మించేందుకు సంబంధించిన అనుమతులను కేంద్ర ఆర్థిక శాఖకు కేంద్ర గృహ, పట్టణ వ్యవహారాల శాఖ మంగళవారం జారీ చేసింది. ఇందులో జీపీఆర్ఏకు రూ.1,329 కోట్లు, సీఎస్ఎస్‌కు రూ. 1,458 కోట్లు కేటాయించింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ఐనవోలు గ్రామంలో గతంలోనే 17 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. ఇప్పుడు మరోసారి అదే ప్రాంతంలో వీటి కోసం భూములు కేటాయించడానికి సిద్ధమైంది. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ (సీపీడబ్ల్యూడీ) నేతృత్వంలో పనులు చేపడతారు. రాష్ట్రాల రాజధానుల్లో ఈ ప్రాజెక్టులను కేంద్రం మంజూరు చేస్తుంది. 2018లోనే వీటికి నిధులు మంజూరు కావాల్సి ఉన్నప్పటికీ, ప్రతిపాదనల అనంతరం ప్రభుత్వం మారడంతో పెండింగ్‌లో పడ్డాయి. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం వాటి గురించి పట్టించుకోలేదు. దీంతో రాజధానిలో నిర్మాణాల ప్రసక్తే లేకుండా పోయింది. దీంతో ఇప్పటివరకు ఆర్థిక ఆమోదం లభించక నిర్మాణం ఆలస్యమైంది.

# ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం- ఏఐవైఎఫ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 17)**
ఎన్నికలకు ముందు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి నాగరాముడు, జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులువిమర్శించారు మంగళవారం నాడు స్థానిక సిఆర్ భవన్ నందు జూన్ 15 జులై 15 వరకు ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ/ ఉపాధి/నిరుద్యోగ భృతి సాధనకై ఐదు లక్షల అర్జీలను రాష్ట్ర గవర్నర్ కు, సీఎం కు పంపించే కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాముడు, మరియు జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 ఎన్నికలకు ముందు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను పూర్తిగా మోసం చేసిందని 40 సంవత్సరాల రాజకీయం అనుభవం ఉన్న నన్ను గెలిపిస్తే రాష్ట్రంలో సంపద సృష్టించి 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని , అలా చేయలేని పక్షంలో ప్రతి నిరుద్యోగికి 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని ఆమె ఇచ్చి సంవత్సరం పూర్తి అయిన ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ మినహాయించి ఏ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు ముఖ్యమంత్రి గారికి యువతకు ఉపాధి కల్పించే విషయంలో ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఇప్పటికి నాలుగు లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండేదని అయితే కేవలం 16 వేల పోస్టులకు మాత్రమే డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి మిగతా శాఖల ఉద్యోగాల గురించి గానీ నిరుద్యోగ భృతి గాని మర్చిపోయారని




విమర్శించారు ఎన్నికల హామీ ప్రకారం 20 లక్షల ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న 2 లక్షల 60 వేల వాలంటరీల ను తొలగించారని వారు ఆవేదన వ్యక్తం చేశారు అధికారం చేపట్టి సంవత్సరం పూర్తయిందని కేకులు కట్ చేసుకుని సంబరాలు చేసుకునే పాలకులు నిరుద్యోగులకు ఇచ్చిన హామీ ఏం చేశారని వారి ప్రశ్నించారు కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలు చేయకుండా యువతను నిర్లక్ష్యం చేస్తున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యోగమైన కల్పించండి, లేదంటే స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేయండి, లేదంటే యువగలం పాదయాత్రలో నిరుద్యోగ భృతి కి ప్రణాళికల సిద్ధం చేశామని చెప్పిన విధంగా నిరుద్యోగ భృతి అయిన ఇప్పటివరకు ప్రతి ఒక్కరికి రావలసిన 36000 తోపాటు ప్రతి నెల 3000 ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర గవర్నర్ కి , సీఎం, నిరుద్యోగుల నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల అర్జీలు పంపించాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి పిలుపునివ్వడం జరిగింది కావున అందులో భాగంగా ఈనెల 20వ తేదీ శుక్రవారం నాడు ఉదయం 10 గంటల నుండి కర్నూలు కలెక్టర్ కార్యాలయాల దగ్గర అర్జీలు పంపించేలి కార్యక్రమం జరుగుతుంది కావున అధిక సంఖ్యలో యువతీ యువకులు నిరుద్యోగులు పాల్గొని ఏఐవైఎఫ్ ఉద్యమానికి తోడ్పడడమే కాకుండా ప్రభుత్వానికి కనువిప్పు కలిగే విధంగా ఈ పోరాటంలో భాగస్వాములు కావాలని వారి పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, బిసన్న, నగర నాయకులు చంటి, కాసిం, అఖిల్, శివ, రాజేష్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# గోనెగండ్లలో “వెన్నుపోటు” పుస్తక ఆవిష్కరణ చేసిన వైసీపీ శ్రేణులు

**గోనెగండ్ల,:- ప్రతినిధిజూన్ 17( రిపబ్లిక్ న్యూస్)**
మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయ ఆవరణలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక గారి ఆదేశాల మెరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఏడాదైనా అమలు చేయకపోవడం ద్వారా ప్రజలకు నిజమైన వెన్నుపోటు పొడిచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే అని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోనెగండ్ల మండల అధ్యక్షులు కె.వి. కృష్ణ రెడ్డి ,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు టి.మురళి నాయుడు ,యువ నాయకులు ఇమ్రాన్ నవాజ్ గారు “వెన్నుపోటు” పేరుతో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను పేర్కొంటూ ప్రచురించిన పుస్తకాన్ని పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడిన కె.వి. కృష్ణ రెడ్డి, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు టి.మురళి నాయుడు, యువనాయకులు టి. ఇమ్రాన్ నవాజ్ లు... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ఏడాది కాలంగా ప్రజలను మోసం చేస్తోందని, సంక్షేమం అనే మాట మరిచి కక్షపూరితంగా పాలన సాగిస్తోందని అన్నారు.



అభివృద్ధి, సంక్షేమం పేరుతో అధికారంలోకి వచ్చి.. అరాచకాలు, హత్యలు, అత్యాచారాలు, నేరాలకు ఆస్థానంగా రాష్ట్రాన్ని మార్చేసిన పరిస్థితిని ప్రస్తావించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై దాడులు జరగడంతోనూ టీడీపీ నేతలపై ఒక్క కేసు కూడా నమోదు కాలేదని, అదే వైయస్ఆర్ కాంగ్రెస్ నాయకులపై పాత కేసులను తిరిగి తెరచి జైళ్లకు పంపిస్తూ రెడ్ బుక్ పాలన పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వారు ఆరోపించారు. పింఛన్ పెంపు ఒక్కటే 'సూపర్ సిక్స్' అని చెప్పే చంద్రబాబు ప్రభుత్వానికి మిగిలిన హామీల పరిసరాలే తెలియవా? అంటూ మండిపడ్డారు. తల్లికి వందనం పథకం, రైతు భరోసా, నేతన్న నేస్తం, నిరుద్యోగ భృతి, ఉచిత బస్సు సేవలు... ఇవన్నీ కేవలం మాటలకే పరిమితమై ఉన్నాయని, ఉచిత బస్సు కూడా జిల్లాలకే పరిమితం అని వివరించారు. నాడు-నేడు, ఆరోగ్యశ్రీ వంటి పథకాలను సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
మొత్తానికి ఏడాదిలోనే రూ.1.54 లక్షల కోట్లు అప్పు చేసి ప్రజలకు ఏ సంక్షేమ పథకాన్ని నెరవేర్చలేకపోయిందని, ఇకనైనా కూటమి ప్రభుత్వం మాట తప్పకుండా పరిపాలన సాగించాలని సూచించారు. గతంలో కోవిడ్ వంటి సంక్షోభ పరిస్థితులలోనూ సంక్షేమ కార్యక్రమాలపై రాజీపడని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనను గుర్తు చేస్తూ, ప్రస్తుత పాలన అంతా ప్రజల నమ్మకాన్ని విస్మరించిందని తీవ్రంగా విమర్శించారు.
ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు చికెన్ రాజా, మాజీ మండల కన్వీనర్ దొరబాబు నాయుడు, కే మాబూ వలి, మాజీ ఉప సర్పంచ్ నద్దిముల్లా, బదిలీ ఉస్మాన్ సాబ్, కమల్ భాష, హైదరాబాద్ వలి, రంగన్న నాయుడు, బి మన్సూర్, మునెప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ కార్డు లేని దిక్కులేని అనాధల పిల్లల కొరకు స్పెషల్ డ్రైవ్

**కర్నూలు ప్రతినిధి జూన్ 17(రిపబ్లిక్ న్యూస్)**
జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు మంగళవారం సాథి కమిటీ మెంబర్స్ కర్నూలు వెంకటరమణ కాలనీ పంప్ హౌస్ ఎదురుగా ఇందిరానగర్ నందు నిర్వహించిన తనిఖీలలో 22 మంది ఆధార్ కార్డు లేని పిల్లలను గుర్తించడం జరిగింది. వీరందరినీ సాథి కమిటీ కర్నూల్ న్యాయ సేవా సదన్ నందు సాథి కమిటీ చైర్మన్ అయిన లీలా వెంకట శేషాద్రి ముందు హాజరు పరిచారు జడ్జిగారు వీరిలో ఒకటి నుంచి ఐదు సంవత్సరాలు ఆడ పిల్లలందరిని చదువు కొరకు మరియు ఉజ్వల భవిష్యత్తు కొరకు పెద్దపాడు నందుగల బాలసదన్ లో మరియు మగ పిల్లలను పుల్లారెడ్డి కాలేజీ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న విజ్ఞాన పీఠంలో వారందరినీ చేర్పిస్తారని వారితో చెప్పడం జరిగింది వారికి మెరుగైన విద్య అందించడంతో పాటు వారికందరికీ ఆధార్ కార్డులు



ఇప్పించే ఏర్పాటు చేస్తామని చెప్పారు. అనంతరం జడ్జి మాట్లడుతూ గౌరవనీయులైన జాతీయ న్యాయ సేవల అథారిటీ 13-05-2025న సాథి(SAATHI) ప్రచార పత్రాన్ని “సర్వే ఫర్ ఆధార్ అండ్ యాక్సెస్ టు ట్రాకింగ్ %ఔ% హొలిస్టిక్ ఇంక్లూజన్”ను ప్రారంభించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న



దిక్కులేని/అనాథ పిల్లలను గుర్తించడం మరియు మద్దతు ఇవ్వడం ఈ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యం, ఆధార్ నమోదు, చట్టపరమైన సహాయం మరియు సంక్షేమ పథకాలకు అనుసంధానం చేయడం ద్వారా ఏ బిడ్డకు చట్టపరమైన గుర్తింపు లేదా హక్కులు మరియు హక్కులను పొందే అవకాశం లేకుండా ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెల్లి వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ నిర్మల డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద మొదలగువారు పాల్గొన్నారు.

# మార్పులతో నగర రూపురేఖలు మార్చాలి

**నగరపాలక అధికారులతో మంత్రి టీజీ భరత్**

**ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాలపై సమీక్ష**

**అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి**

**కర్నూలు, ప్రతినిధి జూన్ 17(రిపబ్లిక్ న్యూస్)**
నగర రూపురేఖలు మార్చేందుకు అవసరమైన మార్పులు చేపట్టి, కర్నూలును రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేయాలని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టీజీ భరత్, నగరపాలక అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కమిషనర్ యస్.రవీంద్ర బాబుతో కలిసి ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక విభాగాల అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష నిర్వహించారు. ముందుగా గుత్తేదారులతో మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని, లెస్‌లకు 5% కంటే ఎక్కువ పోవద్దని సూచించారు. 5% కంటే ఎక్కువ లెస్‌లకు టెండర్ వేసిన పనులపై, క్వాలిటీ కంట్రోల్ బోర్డు ద్వారా నాణ్యత ప్రమాణాలు తనిఖీలు చేశాకే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదే విధంగా పనులు దక్కించుకుని ప్రారంభించకుండా జాప్యం చేస్తే చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని మంత్రి హెచ్చరించారు. అనంతరం పట్టణ ప్రణాళిక విభాగ



అధికారులతో, ప్లానింగ్ కార్యదర్శులతో మాట్లాడారు. నగరాన్ని సుందరంగా, అందంగా ఉండాలంటే పట్టణ ప్రణాళిక సిబ్బంది పర్యవేక్షణ చాలా కీలకమైనదన్నారు. ఆక్రమణలు ఉపేక్షించొద్దని, దీనిపై పైస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. వెండర్స్ జోన్లను త్వరితగతిన ఏర్పాటు చేయాలని, బహిరంగ ప్రదేశాల రహదారులపై తోపుడు బండ్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో వీధి వ్యాపారులు ఎంతమంది ఉన్నారో, అనుమతులు ఎంత మంది తీసుకున్నారో వంటి వివరాలను వారంలోగా తనకు అందజేయాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఎక్కువ ఉన్న ప్రదేశాల్లో రహదారుల ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లోనూ ఆలస్యం చేయొద్దని స్పష్టం చేశారు. రహదారులపై, కూడళ్లపై బ్యానర్లు, పోస్టర్లు అతికించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వ్యక్తులు జరిమానాతో వినకపోతే, కేసులు నమోదు చేసేందుకు వెనకాడొద్దని స్పష్టం చేశారు.





అభివృద్ధి పనులకు ఆటంకం కలిగించే ఆక్రమణలు తక్షణమే తొలగించాలని, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు అన్వేషించి వెండర్ జోన్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రాంతాలు సుందరంగా తీర్చిదిద్దేందుకు, క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బంది ప్రణాళిక రూపొందించాలని, అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, ఎంఈ లీల ప్రసాద్, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అంజాద్ బాష, కార్పొరేటర్ పరమేష్, డిఈఈలు, తదితరులు పాల్గొన్నారు

# ఎర్రగుడూరులో రేషన్ డీలర్లను నియమించమని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం

**పాములపాడు జూన్ 17 రిపబ్లిక్ న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కార వేదికలో జిల్లా సివిల్ సప్లై అధికారి రాజు నాయక్ కు పాములపాడు మండలం ఎర్ర గూడూరు గ్రామంలో రేషన్ డీలర్లను నియమించమని జాతీయ బీసీల కార్యదర్శి డాక్టర్ బత్తుల సంజీవ రాయుడు ఇవ్వడం జరిగింది . 2018 వ సంవత్సరంలో గ్రామంలో ఉన్న డీలర్లు సస్పెన్స్ కు గురయ్యారని ఏడు సంవత్సరముల నుండి పక్క గ్రామం నుండి డీలర్లు వచ్చి రేషన్ పంపిణీ చేయడం జరుగుతున్నదని ఈ విధంగా చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులకు



గురవుతున్నారని , రేషన్ డీలర్లను కొత్త వారిని నియమించాలని స్థానికులకు మరియు నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తే మెరుగైన సేవలు ప్రజలకు అందే అవకాశం ఉందని జిల్లా అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు, ఈ కార్యక్రమంలో ఎర్రగుడూరు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలి

## ..ఎం.పి బస్తిపాటి నాగరాజు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 17)**
మారుతున్న జీవన విధానంలో ప్రతి ఒక్కరూ యోగాను అలవాటు చేసుకోవాలని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు..ఈ నెల 21 న అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా ప్రజలకు యోగ పై అవగాహన కలిపించేందుకు కర్నూలు రూరల్ మండలం పంచాలింగాల గ్రామంలోని తన స్వగృహం లో ఆయన యోగాసానాలు చేసారు...యోగా చేయడం వలన మంచి ఆరోగ్యం కలుగుతుందని..యోగా శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఒత్తిడిని తగ్గిస్తుందని ఎం.పి నాగరాజు తెలిపారు.

# యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు

## - వ్యవసాయ అధికారి పవన్ కుమార్

**బండి ఆత్మకూరు, జూన్ 17, (రిపబ్లిక్ న్యూస్):-**
రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అధిక దిగుబడులు పొందవచ్చునని మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలంలోని ఈర్నపాడు, కడమలకాలువ గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు కీలక సూచనలు చేశారు.మండలంలో 6955 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులుగా ఉన్నారని తెలిపారు.రైతులు ఈ కేవైసీ కొరకు రైతు సేవ కేంద్రాలకు,గ్రామ సచివాలకు తిరగవలసిన అవసరం లేదని,ఈ కేవైసీ అప్డేట్ అయిందని ఏవో చెప్పారు. 365 రోజులు భూమిని పంటలతో కప్పి ఉంచడం ద్వారా భూమి యొక్క సేంద్రియ కర్బనం శాతం పెంచుకోవచ్చునన్నారు. పంట మార్పిడి విధానంతో పంటల వైవిధ్యం ద్వారా భూమిలో పోషకాలు అందుబాటులోకి వచ్చి పంట దిగుబడి పెరుగుతుందన్నారు. అంతేకాకుండా చీడపీడలు వల్ల కలిగే నష్టాన్ని నివారించవచ్చునని తెలిపారు.అవసరం మేరకు మాత్రమే రసాయనిక ఎరువులు, పురుగుల మందులు, కలుపు మందులు వాడాలనీ రైతులకు సూచించారు. రైతులు సాధ్యమైనంత వరకు సేంద్రియ వ్యవసాయము వైపు మొగ్గు చూపాలని ఏవో కోరారు.సాగు చేయదలిచిన పంటలకు సిఫారసు చేయబడిన పంట యాజమాన్య పద్ధతుల అమలులో అంతర పంటలుగా కంది,సజ్జ, అలసంద, సరిహద్దు పంటలుగా జొన్న, మొక్కజొన్న, ఎర్ర పంటలుగా బంతి ఆముదం, ఆవాలు సాగు చేయాలని వీటన్నింటికీ లింగాకర్షణ బుట్టలు, పసుపు, తెలుపు,నీలం రంగు జిగురు పల్లాలతో పాటు వేప కషాయంను ఉపయోగించి తక్కువ ఖర్చుతో అధిక లాభాలు పొందాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల గ్రామ సర్పంచ్ లు, ఎంపీటీసీలు వ్యవసాయ విస్తరణ సిబ్బంది సాగ్రమాట్, నాగరాజు పలువురు రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయ అధికారి పవన్ కుమార్

# ప్రైవేటు స్కూల్ల లోఅధిక ఫీజులను అరికట్టాలి

**కర్నూలు , ప్రతినిధి జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్):**
డి ఈ ఓ ఎస్ సామ్యూల్ పాల్ ని కోడుమూరు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ అనంతరత్నమ్ మాదిగ ఐ ఎన్ యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎం ఖాద్రి పాషా జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ ఎడ్లూరి లాజరస్ కాంగ్రెస్ నాయకులు జె నాగరాజు జె కుమార్ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా కోడుమూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ ఈనాటి



తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తల్లికి వందనం స్కీం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి విద్యార్థి విద్యార్థినీల తల్లుల అకౌంట్లో చదువుకోడానికి నగదును కేటాయించడం జరిగింది. ఇది అదునుగా చూసుకుని ప్రైవేటు స్కూల్ యజమాన్యం వారు అక్రమంగా అధిక ఫీజులు పెంచడం జరిగింది. కొంతమంది విద్యార్థిని తల్లిదండ్రులు ఎందుకు ఈ విధంగా అమాంతంగా ఫీజులు పెంచారని అడగగా మీకు ఉచితంగా ప్రభుత్వము నుండి తల్లికి వందనం స్కీం ద్వారా నగదు వస్తుంది కనుక మేము ఫీజులు పెంచామని కొన్ని ప్రైవేటు సంస్థలు చెప్పకనే చెబుతున్నాయి కావున ప్రభుత్వము ప్రభుత్వ ఉన్నత అధికారులు స్పందించి ప్రైవేట్ స్కూళ్ల యజమాన్యాన్ని పిలిపించి అధిక ఫీజులను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామని మాట్లాడారు లేదంటే విద్యార్థుల తల్లిదండ్రులను ప్రజలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ తరఫున ధర్నాలు చేయడానికి కూడా వెనకాడమని తెలియజేశారు.

# ఆవిర్భావదినోత్సవం ఘనంగా నిర్వహించాలి

## - ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు నాగరాజు

**బండి ఆత్మకూరు, జూన్ 17, (రిపబ్లిక్ న్యూస్):-**
పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రతి గ్రామం నుండి పల్లె పండుగ వాతావరణంలో మాదిగ వాడల్లో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు నంద్యాల ఇన్చార్జి డాక్టర్ మున్నంగి నాగరాజు ఆదేశించారు. మంగళవారం ఆయన బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామంలో పర్యటించి ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్షించారు.ఈ సమావేశం బండి ఆత్మకూరు మండల ఇంచార్జ్ మదనపల్లి బుజ్జి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలకు పలు కీలక సూచనలు ముఖ్యంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు ఈ సమావేశంలో ఎంఎస్పీ జాతీయ నాయకులు చిలక రాబిన్సన్ రాజు, ఎమ్మెస్పీ జిల్లా అధికార ప్రతినిధి. భాష పోగుల దుర్గా మాదిగ, దర్గయ్య మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి పూల వెంకట సుబ్బన్న మాదిగ, బండిఆత్మకూరు మండలం కో ఇన్చార్జిలు ఇటిక్యాల శివకుమార్ మాదిగ ,అడ్డాకుల చిన్న సుబ్బరాయుడు మాదిగ, బాల సురేష్ మాదిగ, రామారావు మాదిగ,ఆర్.నాగన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# అరుగుపై కూర్చున్నందుకే
# దళితులపై అగ్రవర్ణాల దాడి





**అనంతపురం ప్రతినిధి క్రైమ్, జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్):** ఉపాధి హామీ పథకం బిల్లులను తీసుకొచ్చేందుకు చింతకాయ మంద నుంచి పక్క గ్రామానికి వెళ్లి నగదును తీసుకొని తిరిగి గ్రామంలోకి ప్రవేశించేటప్పుడు అరుగు పై కూర్చుందామని వెళ్లిన వ్యక్తిపై అగ్రకులాలు వారు దాడి చేసినందున రక్తస్రావంతో చేతికి గాయమై మూతికి కుట్లు పడ్డాయి. అగ్రకులాలు .. లే మాల లంజా కొడకా మీది ఏ కులం అని అరుగుపైన కూర్చున్న వ్యక్తి పై విచక్షణారహితంగా దాడి చేయడం జరిగింది.అందులో భాగంగానే గత నాలుగురోజుల క్రితం శుక్రవారం నాలుగు గంటలకు ఎల్లనూరు మండలం చింతకాయ మంద గ్రామంలో సంఘాల లక్ష్మయ్య (34 ) రఘునాథ్ ల పై. అగ్రవర్ణ కులాలు దాడి చేయడం జరిగింది. అడ్డొచ్చిన వారిని కూడా విచక్షణారహితంగా బీరు బాటిళ్లు,బండరాళ్లతో కొట్టదాంతో లక్ష్మయ్య కుడి చేతికి, మొహానికి బలమైన గాయాలు అయ్యాయి. దీంతో రక్తం కారి మతిస్థిమితం కోల్పోయి అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది.

మాల లంజా కొడకల్లారా అరుగుపై కూర్చుంటారా మీ అంతు చూస్తా అని మీరు కేసులు పెట్టినా ఏమి కావుఅని కేసులు పెట్టి తిరిగి మీరు గ్రామంలో తిరిగేది చూస్తా, నిన్ను చంపకుండా ఉండమని బెదిరించారు. దీంతో అగ్రవర్ణాల నుంచి గాయపడిన వ్యక్తికి ప్రాణహాని ఉంది అని బాధిత తరపున కుటుంబ సభ్యులు చెబుతున్నారు. కేవలం అరుగుపై కూర్చున్న మాత్రాన దాడి చేయడం సరైంది కాదని వాదించడంతో అగ్రకులాల వారు బీరు బాటిళ్లుతో పొడిచాడు. రాళ్లతో వ్యక్తిని బలంగా కొట్టడంతో రక్తపు మడుగులో పడి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోవడం జరిగింది. చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వ్యక్తిని అక్కడ ఉన్న వ్యక్తులు .కొందరు రక్షించే ప్రయత్నం చేయసాగారు.అయితే ఈ సంఘటన గమనించిన కొంతమంది వారి కుటుంబానికి చేరవేయడంతో అక్కడకు చేరుకొని లక్ష్మయ్య ను కాపాడే ప్రయత్నం చేయసాగారు. ఒక ప్రైవేటు వాహనంలో లక్ష్మయ్యని తీసుకొని అనంతపురంలోని ప్రభుత్వ సరోజన ఆస్పత్రికి లక్ష్మయ్య ను ఎమర్జెన్సీ వార్డులో అడ్మిషన్ చేయడం జరిగింది. అడ్మిషన్ లో భాగంగా ఆస్పత్రి అవుట్ పోస్టులో ఉన్న పోలీసులు విచారణ లో భాగంగా దాడి జరిగిన ఘటనపై దాడిలో గాయపడిన వ్యక్తి సదరు బంధువులను ప్రాథమిక విచారణ చేపట్టి ఎమ్మెల్సీ కేసు కట్టడం జరిగింది. అయితే అదే రోజున ఆసుపత్రి డాక్టర్లు లక్ష్మయ్య నీకు బాగానే ఉంది అని మీరు ఆసుపత్రి నుండి వెళ్లిపోండని బలవంతం చేయగా వారు గ్రామానికి తిరిగి వెళ్ళిపోయారు.

ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు పేషంట్ అడ్మిషన్ లో ఉంటే ఆ పేషెంట్ ని బలవంతంగా ఆస్పత్రి నుంచి బయటికి పంపొచ్చా. బలవంతంగా బయటికి పంపడానికి గల కారణాలు తెలియాలి. పోలీసులు ప్రభుత్వ వైద్యులు కలిసి ఈ కేసును నీరు కార్చే ప్రయత్నం చేస్తున్నారు.ఎమ్మెల్సీ కేసు పరిధిలో ఉన్న దాడి ఘటన తెలిసి సర్వజన ఆసుపత్రి వైద్యులు నిర్లక్ష్యంగా ఎందుకు వ్యవహరించారనేది ప్రశ్నార్థకంగా మారింది.

దాడిలో గాయపడిన వ్యక్తి ని ఆస్పత్రి నుంచి పంపించిన డాక్టర్లపై వారి కుటుంబ సభ్యులు మండిపడ్డారు. ప్రమాదం జరిగిన సంఘటన ఆసుపత్రి వైద్యులకు తెలిసి నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడం వల్ల తమ వ్యక్తి ప్రాణాలు కోల్పోయి ఉంటే ఎవరు బాధ్యత వహిస్తారని ఆవేదన చెందారు. అనంతరం సోమవారం అడ్మిషన్ కావడం జరిగింది. అయితే పాత ఎమ్మెల్సీ కేసు పైన ఉన్న వ్యక్తిని అదే కేసు పైన ఆసుపత్రిలో సోమవారం రీ అడ్మిషన్ చేయడం జరిగింది. దాడి జరిగి దాదాపుగా నాలుగు రోజులవుతోంది.ఇప్పటివరకు పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసినా పోలీసులు తమ కంప్లైంట్ ను తీసుకోలేదని పోలీసులు సరిగా స్పందించలేదని, బాధితుడు సోమవారం జిల్లా ఎస్పీ ఐపిఎస్ కి అర్జీని అందజేయడం జరిగింది. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పి చొరవతో ఎల్లనూరు పోలీసు ఉన్నతాధికారులకు దాడి పై కేసు కట్టకుండా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని డీఎస్పీ ఎల్లనూరు పోలీస్ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో పోలీసుల్లో చలనం.వచ్చింది. ఎల్లనూరు సిఐ లేదా ఎస్ఐ లు జరిగిన ఘటన పై విచారణ చేపట్టాలి. అయితే స్టేషన్ రైటర్ అనంతపురం సర్వజన ఆసుపత్రికి వచ్చి విచారణలో భాగంగా సోమవారం బాధితున్ని కలిసి స్టేట్ మెంట్ తీసుకోవడం జరిగింది. జిల్లా ఎస్పీ ఆదేశాలను జిల్లా డిఎస్పి ఆదేశాలను తుంగలో తొక్కి ఎల్లనూరు స్టేషన్ రైటర్ వచ్చి విచారణ చేపట్టడం గమనార్హం. అయితే బాధితుడు మేరకు స్టేషన్ రైటర్ స్టేట్మెంట్ తీసుకొని బాధితునితో సంతకం చేయించుకోవడం జరిగింది.

## పరిష్కార వేదికగా. జిల్లా ఎస్పీని కలిసి బాధితుడు

దాడి జరిగింది శుక్రవారం సాయంత్రం అయితే బాధితుడు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్స్ చేసినా పోలీసు ఉన్నతాధికారులు స్పందించలేదు. మూడు రోజులుగా ఎల్లనూరు పోలీసులు స్పందించకపోవాదంతో సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జరిగే ప్రజా సమస్య పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీని కలిసి బాధితుడు అర్జీ సమర్పించడం జరిగింది. దీంతో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ చొరవతో ఎల్లనూరు పోలీసులలో చలనం ఏర్పడి తూ తూ మంత్రంగా విచారణ చేపట్టి అగ్రవర్ణాలకే కొమ్ముకాస్తున్నారు.

## వివరాలు ఇలా : -

ఎల్లనూరు మండలం చింతకాయ మంద గ్రామానికి చెందిన సంఘాల లక్ష్మయ్య (34) తండ్రి నారాయణ స్వామి స్థిర నివాసం ఉన్నారు. ఈ నేపథ్యంలో గత నాలుగు రోజుల క్రితం చింతకాయ మండలం నుంచి పక్క గ్రామానికి ఉపాధి హామీ మొత్తాన్ని బయోమెట్రిక్ ద్వారా డబ్బులు డ్రా చేసుకొని తిరిగి గ్రామానికి వచ్చి అరుగుపై కూర్చున్న దళిత లక్ష్మయ్య పై అగ్రకులాల వారు నా కొడకా అరిగిపోయి ఇంట్లో కూర్చుంటావురా అని బీరు బాటిల్లతో, రాళ్లతో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై చేతికి గాయపరిచి మూతికి బలంగా కొట్టడంతో మూర్తికి కుట్లు పడ్డాయి.దీంతో లక్ష్మయ్య ఎల్లనూరు పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇచ్చినా కూడా కంప్లైంట్ తీసుకోకుండా బాధితున్ని పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ నిర్లక్ష్యం చేసిన పోలీసుల పై సోమవారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీకి లక్ష్మయ్య ఫిర్యాదు చేయడం జరిగింది. ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ చొరవతో ఎల్లనూరు



పోలీసుల్లో చలనం వచ్చింది. దీనిపై పోలీసు ఉన్నత అధికారులు విచారణ చేపట్టాల్సి ఉండగా స్టేషన్ రైటర్ ను విచారణలో భాగంగా అనంతపురం సరోజైన ప్రభుత్వ ఆసుపత్రికి స్టేషన్ రైటర్ ను పంపి ఘటనపై బాధితుడు ఇచ్చిన వాంగ్మూలాన్ని నమోదు చేయడం జరిగింది. దీంతో స్టేషన్ రైటర్ బాధితునితో సంతకాలు చేయించుకోవడం జరిగింది.దాడి చేసిన వారిపై పోలీసులు చర్యలు తీసుకుని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీ చొరవతో పోలీసుల కదలిక

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎల్లనూరు పోలీసులకు చలనం వచ్చింది. అయితే దాడి ఘటన లో భాగంగా ఎస్సై ,సీఐవిచారణ చేపట్టాల్సి ఉంది. అయితే పోలీస్ స్టేషన్ రైటర్ బాధితులతో స్టేట్మెంట్ తీసుకున్నారు.

# అన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో
# పాత్రికేయుల పిల్లలకు ఫీజు రాయితీకి చర్యలు

- **నేను కూడా పాత్రికేయ కుటుంబం నుంచే వచ్చా**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్**
- **పాత్రికేయుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట**
- **పాత్రికేయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
- **అసెంబ్లీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తా**
- **పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

**అనంతపురం ప్రతినిధి , జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్ ):** నగరంలోని టవర్ క్లాక్ వద్దనున్న ప్రెస్ క్లబ్ లో మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ , పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షఫీవుల్లా, జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ సహకారంతో సుమారు 280 మంది పాత్రికేయుల పిల్లలకు ఈ ఏడాదికి విద్యకు సంబంధించిన విద్యా మెటీరియల్, నోటు పుస్తకాలు పెన్సిల్లు, ఇతర విద్యాసామాగ్రిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ చేతుల మీదుగా అందజేశారు. ముందుగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉరవకొండ హెచ్ఎంటీవీ పాత్రికేయుడు నాగరాజు మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే, తదితరులు పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాత్రికేయుల పిల్లలకు అన్ని కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు రాయితీ ఇచ్చే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఉచిత నోటు పుస్తకాల పంపిణీ చేయడం పట్ల వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, బాలాజీ ఎడ్యుకేషన్ ట్రస్ట్ వారిని ప్రశంసించారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని, మా నాన్నగారు కర్ణాటకలో ప్రభుత్వ ఉద్యోగిగా ఉండి రిటైర్డ్ అయ్యారని, అంతకుముందు మా నాన్న కొద్ది రోజులు చిత్రదుర్గ జిల్లా రిపోర్టర్ గా పనిచేసేవారని, కొన్ని ఆర్టికల్స్ ప్రింట్ మీడియాకు చాలా ఆలోచించి, విశ్లేషించి రాసేవారని, ఆయన రాసే న్యూస్ గురించి ఇప్పుడు కూడా గుర్తు చేసుకుంటు ఉంటానని, నన్ను కూడా మీ కుటుంబ సభ్యుడిగా పరిగణించవచ్చన్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రద్దు గురించి తెలియజేశారని, ఈ విషయమై లేఖ ఇచ్చిన రోజే సాయంత్రానికి ప్రొసీడింగ్స్ జారీ చేశామన్నారు. జర్నలిస్టుల గ్రీవెన్స్ ను పరిష్కరించేందుకు ఇన్చార్జిగా డిఐపిఆర్ఓ ఉంటారని, డిఐపిఆర్ఓ కార్యాలయానికి వారానికి ఒకరోజు ఒక లిఖితమైన సమయాన్ని ఇవ్వబడుతుందని, ఎలాంటి సమస్య ఉన్న లిఖితపూర్వకంగా తెలియజేయాలని, అనంతరం సమస్యలు తనకు తెలియజేయాలని, ఎంతవరకు సహాయం చేయగలుగుతామో ఖచ్చితంగా అంత సహాయం చేస్తామన్నారు. జర్నలిజం అనేది ఒక ఉత్తేజకరమైన వృత్తి అని, ఎంతో ఉత్సాహంతో ఒక జర్నలిస్ట్ వ్యాసం రాయడం మొదలు పెడతాడని, ఒక జర్నలిస్టు ఒక వ్యాసం రాయాలంటే కొన్ని రోజులు ఆలోచించి, దానికోసం తిరిగి, కొందరితో మాట్లాడి అన్ని రకాల వీక్షణతో వ్యాసం రాయడం జరుగుతుందని, వారిని ఒక ఆర్టిస్ట్ తో పోల్చవచ్చన్నారు. ప్రజాస్వామ్యంలో కార్యనిర్వాహక, న్యాయవ్యవస్థ, శాసనవ్యవస్థతో పాటు జర్నలిస్ట్ నాలుగవ స్తంభం అని అన్నారు. జిల్లా యంత్రాంగం అందరు జర్నలిస్టుకి గౌరవాన్ని ఇచ్చిందన్నారు. జర్నలిస్టుల అభిప్రాయాలు చాలా విలువైనవన్నారు. జర్నలిస్టులు రాసిన వ్యాసాలకు దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు మంచి చదువు దేవుడు అందించాలని కోరుకుంటున్నామన్నారు.



**పాత్రికేయుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట : పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**

ఈ సందర్భంగా పాత్రికేయుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పల్లి వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి సహకారంతో ఈరోజు పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేయడం ఎంతో ఆనందదాయకమన్నారు. పాత్రికేయుల పిల్లలకు కొంత సహాయ సహకారాలు అందించడం అదృష్టంగా భావిస్తున్నామని, ఇది ఎంతో మంచి కార్యక్రమం అని, ఈ కార్యక్రమం నిర్వహించిన రేపటి రామాంజనేయులు, షఫీ వుల్లా మరియు మిగతా పాత్రికేయుల సభ్యులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములు కావడం తమకి ఎంతో ఆనందదాయకంగా ఉందని, ఇది మంచి అవకాశంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. గత 40 ఏళ్లుగా మా మామయ్య, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వారి ఉన్నతికి మరియు మా బాలాజీ విద్యా సంస్థల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్న పాత్రికేయులకు, వాటి యాజమాన్య ప్రతినిధులకు మా పల్లె కుటుంబం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ మరియు పీవీకేకే ఇంజనీరింగ్ కళాశాల ద్వారా విద్యార్థులకు అందిస్తున్న విద్యారంగంతో పాటు అనేక కార్యక్రమాలను సమాజం దృష్టికి తీసుకువెళ్లడమే కాకుండా ఇటు విద్య అటు రాజకీయ పరంగా సహాయ సహకారాలు ఇస్తున్న మీడియా రంగానికి మా కుటుంబానికి ఎంతో మంచి అనుబంధ ఉందని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అయితే పాత్రికేయ వృత్తిలో రాణిస్తున్న ఎంతోమంది పాత్రికేయులు ఎన్నో ఇబ్బందులతో కుటుంబాన్ని పోషించుకుంటున్నారని, అలాంటి వారి సమస్యల పరిష్కారానికి పల్లె కుటుంబం ఎల్లప్పుడూ తమ వంతు సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు. పాత్రికేయుల సమస్యలపైనే కాకుండా వారి సంక్షేమానికి నా వంతుగా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పాత్రికేయుల పిల్లల ఉన్నత విద్యకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా పల్లె ఉమా ట్రస్ట్ ద్వారా పాత్రికేయుల సంక్షేమానికి ఈరోజు ఎంతో కొంత ఇవ్వడం గర్వకారణంగా ఉందన్నారు. మా మామయ్య ఈరోజు విద్యావేత్తగానే కాకుండా రాజకీయ నాయకుడిగా అత్యున్నస్థాయికి ఎదిగాడంటే అందుకు పాత్రికేయుల పాత్ర ఎంతో ఉందని వారి మేలు ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య పారదర్శకంగా సమాచారం తెలియజేసే వారధన్నారు. వారి ఇచ్చే సమాచారం విశ్వసనీయత మీద ఉండాలని, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా సహకారం జిల్లా యంత్రాంగానికి అవసరమన్నారు. ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి కట్టబడి ఉందన్నారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఉరవకొండకు చెందిన హెచ్ఎంటీవీ పాత్రికేయుడు నాగరాజు పిల్లల చదువుకు అయ్యే ఖర్చును శ్రీ బాలాజీ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా భరించి చదివిస్తామని ఆ సంస్థ చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి







వెల్లడించారు. పాత్రికేయులు వేరు కాదు మేము, మీరు వేరు కాదని, మనమందరం ఒక కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పాత్రికేయులు ఫ్రంట్ లైన్ వారియర్స్ గా సమాజ అభివృద్ధికి పాటుపడుతున్నారని కొనియాడారు. అన్ని రంగాలను సరైన దిశగా నడిపించే శక్తిగా పాత్రికేయ రంగానికి ఉందని గుర్తు చేశారు.అంతకుముందు ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు షఫీ ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ, పాత్రికేయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. విద్యాసంస్థల్లో ఫీజు రైతుతోపాటు ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్లు, ఇండ్ల స్థలాలు, ఇండ్ల నిర్మాణం తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. తప్పకుండా పాత్రికేయుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు , సీనియర్ పాత్రికేయులు ఆజాద్, రామాంజనేయులు, సంతోష్ రెడ్డి, శ్రీరాములు, పాత్రికేయు సభ్యులు 10టివి జగదీష్, అమర్, ప్రకాష్, ఆర్ కే టివి నాయుడు, కేశవ, రవి, దాదు, పలువురు పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# 23 మంది బాధితులకు సీఎం సహాయ నిధి

**చెక్కులు పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

**రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి.**

**పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం మాది తంగిరాల సౌమ్య**



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
రాజకీయాలకు అతీతంగా సీఎం సహాయనిధి ద్వారా పేద వర్గాలను ఆదుకుంటున్న ప్రభుత్వం తమదని స్థానిక ఎమ్మెల్యే, ఏపీ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం కాకాని నగర్ కార్యాలయంలో మంగళవారం నాడు నందిగామ నియోజకవర్గంలోని 23 మందికి సీఎం సహాయ నిధి ద్వారా రూ.15 లక్షల 23 వేల 007 రూపాయల చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. వైద్య సహాయం కోసం సీఎం చంద్రబాబు అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన ఎమ్మెల్యేకి బాధితులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. వైద్య పరంగా అధికంగా ఖర్చులు పెట్టుకొనే వారికి సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. పార్టీల కతీతంగా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమములో మునిసిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, లబ్ధిదారులు,కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా వెలుగులు నింపుతూన్న "తల్లికి వందనం".

**కటకంశెట్టి వెంకట ప్రభాకర్ (బాబి)**

**కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో ఆర్డినేటర్**

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 17, (రిపబ్లిక్ న్యూస్)**




మంగళవారం కటకంశెట్టి ప్రభాకర్ కార్యాలయం నందు మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలలో ఒకటైన ప్రధాన హామీ తల్లికి వందనం ను ప్రజలు నమ్మి కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టారని, ఆ నమ్మకాన్ని వమ్ము చేయక తల్లికి వందనం పథకం అమలు చేయడం రాష్ట్రంలో పండుగ వాతావరణం కనిపిస్తుందని, వైఎస్ఆర్సిపి నాయకులు అంటే పార్టీ అధ్యక్షుడి నుంచి గ్రామస్థాయి నాయకులు వరకు ఈ పథకం విషయం చాలా విమర్శలు చేశారని, వాటి అన్నిటిని లెక్కచేయకుండా తనకు తెలిసిన విద్య మాటలతో కాదు చేతలతో చేసి చూపించిన మా నాయకుడు విజినరీ లీడర్ సంపద సృష్టికర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తనకు తానే సాటి, విద్యా సంవత్సరం మొదలైన రోజే ఈ పథకం అమలు చేయడంతో విద్యార్థులు తల్లిలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు, విమర్శించినవారే జేజేలు పలుకుతున్నారని, గత ప్రభుత్వం 42 లక్షల విద్యార్థులకు అమ్మ ఇస్తే, కూటమి ప్రభుత్వం 67 లక్షల విద్యార్థులకు పదివేల కోట్లకు పైగా భారీ నిధులు విడుదల చేయడం, రాష్ట్ర చరిత్రలోనే కాదు, రాష్ట్రాల చరిత్రలోనే ఉండదని, జనవరి నెలలో అమలుపరిస్తే అప్పుడు ఆ మొత్తం కోడిపందాలకు, మద్యం సేవించుటకు ఉపయోగించే వారిని, ఇప్పుడు విద్యార్థులు స్కూల్ ఫీజులు, పుస్తకాలు ఇతర అవసరాల కోసం ఉపయోగపడుతున్నాయని విద్యార్థులు తల్లిలు అరసం వ్యక్తం చేస్తున్నారన్నారు, ఇంట్లో ఒకరు ఉంటే 13000 ఇద్దరు ఉంటే 26000 ముగ్గరు ఉంటే 39,000 నలుగురు ఉంటే 52,000 అలా ఒక్కొక్కరికి 13000 రూపాయలు చొప్పున జమవుతున్నాయని, ఈరోజు తల్లుల ఆనందంలో చిరునవ్వులు చిందిస్తున్నాయని ఈ కార్యక్రమంలో కాకర్లపల్లి చలపతిరావు,కంచిమర్తి లావణ్య, ఏటుకూరి నాగమణి, పడాల గురుమూర్తి బచ్చల కామేశ్వరరావు, మార్కండేయులు, సవరపు సత్తిబాబు,చోడిశెట్టి కృష్ణ, గుబ్బల భాస్కరరావు, గుడాల లోవరాజు, పొదరుపు ఉమా, మందారపు చిట్టిబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 17,( రిపబ్లిక్ న్యూస్)**




అంతర్జాతీయ 11వ యోగాంధ్ర దినోత్సవం పురస్కరించుకుని బోటు క్లబ్ ఉద్యానవనంలో ఈ నెల 21న ఉదయం ఐదున్నర గంటలకు జరుగనున్న యోగా దినోత్సవం లో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో జరిగిన యోగా కార్యక్రమం సన్నద్ధత కార్యక్రమం ఉద్దేశించి ఆయన మాట్లాడారు. దేశంలో ప్రజలంతా యోగబ్యాసం చేసే దిశగా ప్రధాని మోడీ ప్రతిష్టాత్మకంగా యోగా దినోత్సవాన్ని తీసుకున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెండు కోట్ల మందిని భాగస్వాములను చేయాలనేది లక్ష్యంగా పెట్టుకుంది అని అడబాల తెలిపారు. యోగా గురువులు జి. కృష్ణమోహన్ మాట్లాడుతూ మన పూర్వీకులు అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. యోగాసనాలు శారీరక ,మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడమే గాక నిద్రలేమి, మానసిక ఒత్తిడి, జీవనశైలి సంబంధిత వ్యాధులను కూడా నయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, కే .శ్రీరామరాజు ,ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ శాఖ ల ఆధ్వర్యాన "ప్రపంచ ఎడారికరణ మరియు కరువు నివారణ దినోత్సవం"

**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 17, ( రిపబ్లిక్ న్యూస్)**



స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల వద్ద ఉన్న స్థలం లో కాకినాడ ఐడిఎ మరియు ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ శాఖ ల ఆధ్వర్యాన పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.
కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"ఎడారీకరణ మరియు కరువును ఎదుర్కొనే ప్రపంచ దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 17న జరుపుకుంటారని అన్నారు. ఈ రోజుని ఎడారీకరణ మరియు కరువుకు సంబంధించిన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించి,పచ్చదనం పెంపుదల పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.ఆదిత్య కళాశాల అకడమిక్ కోఆర్డినేటర్ నాయుడు మాట్లాడుతూ"ఆరోగ్యకరమైన భూమి అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు ఆధారం అని, ప్రపంచ GDPలో సగానికి పైగా ప్రకృతిపై ఆధారపడి ఉంటుందని అయినప్పటికీ మనం ఈ సహజ మూలధనాన్ని క్షీణింపజేస్తున్నామని,ప్రతి నిమిషం, భూమి క్షీణత కారణంగా వేల ఎకరాల భూమిని కోల్పోతున్నామని ఆందోళన వ్యక్తం చేసారు దీని వలన జీవవైవిధ్య నష్టం, కరువు ప్రమాదం పెరగడం మరియు సమాజాలు స్థానభ్రంశం చెందుతాయని అన్నారు. దీని ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నాయి – ఆహార ధరలు పెరగడం నుండి అస్థిరత మరియు వలసల వరకు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య కళాశాల ఎన్ ఎస్ ఎస్ కోఆర్డీనేటర్ తేజేశ్వరరావు, కాకినాడ ఐడిఎ సభ్యులు , విద్యార్థులు ,పాల్గొన్నారు.

## జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్ రోడ్‌లకు

# భూసేకరణ వేగవంతం చేయండి.

**మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణ కు జాయింట్ ఇన్‌స్పెక్షన్ చేయండి.**

**జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ.**





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ – హైదరాబాద్ సెక్షన్ లో జాతీయ రహదారి ఎన్‌హెచ్ 65ను ఆరు లైన్ల రహదారిగా విస్తరణ, పెదన, వినన్నపేట 216 ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ పనులను వేగవంతం చేసి నివేదికలను సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులను ఆదేశించారు.
జాతీయ రహదారుల విస్తరణ, అవుటర్ రింగ్‌రోడ్‌లకు భూసేకరణ, మెట్రో రైలు ప్రాజెక్టు భూసేకరణకు జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహణ వంటి పలు అంశాలపై మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
సమావేశంలో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా హైదరాబాద్ – విజయవాడ ఎన్ హెచ్ 65 రహదారికి సంబంధించి 226 కి.లో మీటర్ల ఆరు లైన్లల విస్తరణలో భాగంగా నందిగామ డివిజన్‌లోని జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగ్రంచిప్రోలు మండలాలలో జాతీయ రహదారుల అధికారులకు ఎన్‌జాయిమెంట్ సర్టిఫికెట్లకు సంబంధించి ప్రతిపాదనలు పంపవలసి ఉందన్నారు. అనుమంచిపల్లి, షేర్ మహమ్మద్‌పేట, తోటచర్ల, భీమవరం గ్రామాలకు సంబంధించి ఆయా మండల తహాశీల్ధార్లు ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పెదన, వినన్నపేట 216 ఎన్‌హెచ్ జాతీయ రహదారి విస్తరణకు సంబంధించి జిల్లాలో వినన్నపేట తిరువూరు మండలాలలో 9 గ్రామాల నుండి ప్రతిపాదనలు రావాల్సి ఉండగా 5 గ్రామాలకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మిగిలిన గ్రామాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని తిరువూరు ఆర్‌డివోకు సూచించారు.
అవుటర్ రింగ్‌రోడ్ నిర్మాణానికి సంబంధించి జాతీయ రహదారుల అధికారులు అవసరమైన భూమికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని రికార్డులను పరిశీలించి 3ఏ రిపోర్టు తయారు చేసి పంపాలన్నారు. ఇందుకు సంబంధించి కంచికచర్ల, మైలవరం, జి. కొండూరు మండలాలలో 3ఏ ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. జాతీయ రహదారి గ్రీన్‌ఫీల్డ్ ఎల్కెన్‌మెంట్ సంబంధించి 273 ఎకరాలకు గాను 243 ఎకరాలను సేకరించడం జరిగిందని మిగిలిన 30 ఎకరాల పట్టా భూమిని సేకరించేందుకు 3ఏ నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి భూములను సర్వే చేసి 3డి రికార్డులను సమర్పించాలన్నారు. భూములను సర్వే చేసేందుకు సర్వేయర్లు అందుబాటులో లేకుంటే ఇతర మండలాల నుండి సర్వేయర్లను డిప్యూటేషన్‌పై నియమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్‌డివోకు జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ సూచించారు.
సమావేశంలో విజయవాడ, నందిగామ, తిరువూరు ఆర్‌డివోలు కె. చైతన్య, కె. బాలకృష్ణ, కె. మాధురి, ఎన్ హెచ్ ఎఐ ప్రాజెక్ట్ డైరెక్టర్లు ఎం.విద్యాసాగర్ (విజయవాడ), ఎం రామాంజనేయ రెడ్డి (ఖమ్మం), టి. పార్వతీశం (అమరావతి), సంబంధిత మండలాల తహసిల్దార్లు ఉన్నారు.

# కళత్మాక యోగా అదరహో -విజేతలకు అవార్డుల పంపిణీ.

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.**



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
యోగాంధ్ర 2025 లో భాగంగా జిల్లాలో మూడు రోజుల పాటు వివిధ అంశాలలో యోగాసనాలపై నిర్వహించిన రాష్ట్ర స్థాయి కళత్మాక యోగా పోటీలు అదరహో. అనిపించాయని, న్యాయ నిర్ణేతల సమక్షంలో పారదర్శకంగా పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. అంతార్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని యోగాంధ్ర 2025లో భాగంగా మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లో రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి చేసిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియలు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18వ తేది బుధవారం స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో రాష్ట్ర స్థాయి బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్విహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలో యోగాసనాలకు సంబంధించి పలు అంశాలపై గ్రామ, మండల, పట్టణ జిల్లా స్థాయిలో పోటీలను నిర్వహించి జిల్లా స్థాయిలో విజేతల్కెన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన వారికి ఇబ్రహీంపట్నం మండలం గుటుపల్లి డాన్‌బాస్కో స్కూల్ నందు న్యాయ నిర్ణేతల సమక్షంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహించి ఎంపిక చేయడం జరిగిందన్నారు. యోగా నృత్యం, యోగా చిత్రలేఖనం, యోగా ఫోటోగ్రాఫీ, యోగా స్లోగన్, వంటి అంశాలపై రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలోని ప్రతి సచివాలయ పరిధిలో ప్రజలకు యోగాసనాలపై శిక్షణ ఇచ్చామన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు 15 కేటగిరిలో జూనియర్, యంగ్, సీనియర్ గ్రూపులలో గెలుపొందిన విజేతలు మండల, జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయికి చేరుకున్నారన్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు పాల్గొంటారని, అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని జిల్లా కలెక్టర్ జి లక్ష్మీశ అన్నారు.

# ప్రభుత్వం జిల్లాలో మెట్ట భూములన్నింటికీ సాగునీరు అందివ్వాలి

**:-ఏపీ రైతు సంఘం నాయకుల డిమాండ్**



**పాములపాడు జూన్ 17 రిపబ్లిక్ న్యూస్:-**నంద్యాల జిల్లాలోని, ఆత్మకూరు, పాములపాడు, కొత్తపల్లి, మిడుతూరు, బేతంచెర్ల, పాణ్యం, మహానంది, రుద్రవరం మండలాల్లో ఉన్న మెట్ట భూములకు ఎస్ఆర్ఎంసి, సిద్దాపురం, వెలుగోడు రిజర్వాయర్, అలగనూరు రిజర్వాయర్, గోరుకల్లు రిజర్వాయర్, కుందునది, తెలుగు గంగ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా మెట్ట భూములన్నిటికీ సాగునీరు అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పాములపాడులోని, నెమలి వెంకటరెడ్డి సుదర్శనం భవన్ మీటింగ్ హాల్లో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బి.రామేశ్వరరావు అధ్యక్షతన మంగళవారం జిల్లా రైతు సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి ఏ.రాజశేఖర్ మాట్లాడుతూ 2025– 26 సంవత్సరానికి ఖరీఫ్ సీజన్ మే నెలలో వర్షాలు పడడంతో విస్తృతంగా రైతులు పొలాలు దున్ని విత్తనాలు వేయడానికి భూమిని సిద్ధం చేశారు. కానీ కొన్ని మండలాల్లో బోర్లు, బావులు ఉన్న ప్రాంతాలలో మొక్కజొన్న ,పత్తి పంటలు వేయడం జరిగింది కానీ ప్రభుత్వం ఇప్పటివరకు సబ్సిడీ విత్తనాలు ఇవ్వకపోవడం శోచ నీయమన్నారు. జిల్లాలో దాదాపు 50 వేల ఎకరాలలో మొక్కజొన్న నాటే విధంగా అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు కానీ, అమలు చేయడంలో మాత్రం విఫలమవుతున్నారన్నారు. గత రెండు సంవత్సరాల నుండి సరైన పంటలు పండక కాస్తో కూస్తో వచ్చిన పంటలకు సరైన గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పొగాకు మిర్చి రైతులు క్వింటాలుకు పదివేల ధర ఉన్నప్పటికీ ఈ సంవత్సరము 10,000/– నుండి 5,000/– కు పడిపోవడంతో ఇంతవరకు ప్రభుత్వం పొగాకు, మిర్చి అన్ని కంపెనీలపై ఎలాంటి ఒత్తిడి చేయడం జరగలేదన్నారు. రైతుల నుండి మద్దతు ధరకే కొనుగోలు చేస్తామని భరోసాను ప్రభుత్వం ఇప్పటివరకు అన్నదాతలకు కల్పించలేదన్నారు. అటు ప్రకృతి సహకరించక ఇటు మద్దతు ధర లభించక అన్నదాతలు నానా ఇబ్బందులకు మనోవేదనకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మిర్చి 11,700 క్వింటాలుకు తక్కువ అమ్మితే మిగతా డబ్బులు ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పిందే తప్ప, ఆచరణ సాధ్యంలోకి ఇంత వరకు తీసుకురాలేదన్నారు. 50% సబ్సిడీతో అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం రైతులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వి.సుబ్బరాయుడు, జిల్లా సహాయ కార్యదర్శి టి.వెంకటేశ్వరరావు, ఆత్మకూరు మండల, అధ్యక్ష కార్యదర్శులు మా భాష, ఎం.వీరన్న, బేతంచర్ల రామ్మోహన్, జిల్లా నాయకులు సంజీవ రాయుడు, ఓ.ప్రసాద్, జి.దాసు, తదితర మండలాల నుండి వచ్చిన రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

# రైతు సమస్యలపై జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం






**నంద్యాల, జూన్ 17, రిపబ్లిక్ న్యూస్ ::**
నంద్యాల జిల్లా భారతీయ జనతా కిసాన్ మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా వాణిజ్య పంట అయిన పొగాకును రైతులు సాగు చేయడం జరిగింది సదరు వాణిజ్య కంపెనీలు కొనుగోలు మంద గొలుగా కొనటం వలన పొగాకు బేళ్లు స్టాకును రైతులు వర్షాల వల్ల దాచుకోవడానికి నానాయాతన పడుచున్నారు అని జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పొగాకు బోర్డు ద్వారా సదరు నిల్వలను త్వరితగతిన కొనుగోలు జరిపి రైతులకు సహాయపడగలరు అని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా పొగాకు కొనుగోలు జరిపించి వారికి ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని ఇవ్వగలరని ఆశిస్తున్నాము అని, అలాగే మార్కెట్ యార్డ్ ద్వారా రైతులు దగ్గర కొనుగోలు చేసిన జొన్నల కు సంబంధించిన డబ్బు గవర్నమెంట్ రిలీజ్ చేయలేదని దీనివల్ల రైతులు చాలా నష్టపోతున్నారని జాయింట్ కలెక్టర్ కి వివరించడం జరిగింది.. అలాగే రైతులు పంట భూములకు సంబంధించి ఇనాం భూములుగా నమోదు కావడంపై.. దీనిపై చర్యలు తీసుకొని రైతుల భూహక్కు పత్రాలలో మార్పులు చేయవలసిందిగా కోరడమైనది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తాడి. రామకృష్ణ రెడ్డి కిసాన్ మోర్చా గౌరవ అధ్యక్షులు తూము. శివా రెడ్డి..జిల్లా జనరల్ సెక్రటరీ మండ్ల గంగాధర్.. సెక్రటరీ ప్రసాద్ రాజు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర రెడ్డి.. కొలకాని సాంబశివుడు.. గోపాల్ రెడ్డి, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888
బుధవారం 18 జూన్ 2025

# ఐ ఐ ఎఫ్ టి నిర్మాణానికి కేంద్రం నిధులు విడుదల

## త్వరలోనే పనులు ప్రారంభం

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ వెల్లడి



**కాకినాడ జిల్లా ప్రతినిధి జూన్ 17, ( రిపబ్లిక్ న్యూస్ )**
యు. కొత్తపల్లి మండలం పొన్నాడ వద్ద నిర్మించనున్న ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ( ఐ ఐ ఎఫ్ టి) క్యాంపస్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 25 కోట్లు నిధులు విడుదల చేసిందని, ఈ మేరకు మంగళవారం సంబంధిత శాఖకు నిధులు బదిలీ అయ్యాయని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడేళ్ల క్రితం కాకినాడకు ప్రతిష్టాత్మక ఐ ఐ ఎఫ్ టి మంజూరు అవ్వగా, జేఎన్టీయూ తరగతులు నిర్వహిస్తున్నారని, గత ప్రభుత్వ హయాంలో క్యాంపస్ శాశ్వత నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరో 50 శాతం నిధులు భరించేలా రూ 229.81 కోట్ల వ్యయంతో పొన్నాడ వద్ద 25 ఎకరాలు విస్తీర్ణంలో క్యాంపస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. అయితే గత వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు విడుదల చేయకపోవడంతో పాటు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో క్యాంపస్ నిర్మాణం మధ్యలో ఆగిపోయిందన్నారు. ఈ దశలో గత ఏడాది నవంబర్ లో క్యాంపస్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి పీయూష్ గోయల్ ను వ్యక్తిగతంగా కలిసి కలిసి ఒత్తిడి తేవడం తో పాటు రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధుల కోసం చొరవ తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను అభ్యర్థించడం జరిగిందన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కేంద్రం క్యాంపస్ నిర్మాణం పూర్తి చేసేందుకు రూ. 25 కోట్లు నిధులు విడుదల చేసిందని తెలిపారు. పెండింగ్ నిధులు విడుదల అవడంతో త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని, త్వరిత గతిన పనులు పూర్తి చేసి క్యాంపస్ ను అందుబాటులో తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా నిధులు విడుదలకు సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

# నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు...

## శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, లింగాల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఉద్యానవన శాఖ వారు ఏర్పాటు చేసిన ఆయిల్ ఫామ్ మెగా ప్లానిటేషన్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని మొక్కలు పంపిణీ చేస్తున్న వాహనాలు (ట్రాక్టర్లకు) జండా ఊపి ప్రారంభించిన అనంతరం మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన వ్యవసాయ పద్ధతుల ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు అని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చు అని అన్నారు, వత్సవాయి ప్రాంతంలో 90 శాతం భూసారం కోల్పోయిందని ముందుగా పచ్చి రొట్టె విధానం ద్వారా భూసారాన్ని పెంచుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, తొండపు జగన్మోహనరావు మరియు హార్టికల్చర్, అగ్రికల్చర్ అధికారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చారిత్రాత్మకంగా తల్లికి వందనం

## విద్యార్థులకు సన్న బియ్యం తో భోజనం

## పౌష్టికాహారం పంపిణీ

## విద్యార్థులకు అండగా కూటమి ప్రభుత్వం

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య





**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
తల్లికి వందనం సంక్షేమ పథకాన్ని చారిత్రాత్మకంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మంది విద్యార్థులకు వర్తింపజేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మేలు రకం సన్న బియ్యంతో తయారుచేసిన భోజనాన్ని అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. బలవర్ధమైన పౌష్టికాహారం, చికెన్, గ్రుడ్డు, ప్రోటీన్లతో కలిపిన మంచి ఆహారాన్ని అందజేస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తున్నట్లు తెలిపారు.

**ఈనెల 21 నిర్వహించే యోగా దినోత్సవం విజయవంతం చేద్దాం**
యోగాతో ఆనందం ఆరోగ్యకరమైన జీవనం కొనసాగించవచ్చు ఈ నెల 21వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే యోగా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించుకుని విజయవంతం చేద్దామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఐక్యరాజ్యసమితి లో మాట్లాడి ఈ నెల 21న ప్రపంచ వ్యాప్తంగా యోగా డేను అన్ని దేశాలలో నిర్వహించేలా చేశారన్నారు. 21 తారీకు వైజాగ్ లో 5 లక్షల మందితో చారిత్రాత్మకంగా యోగ డే ను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగా దినోత్సవం రికార్డు నెలకొల్పే విధంగా వైజాగ్ లో నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో ప్రభుత్వం ద్వారా సకల మౌలిక సదుపాయాలు కల్పన ప్రభుత్వ పరంగా చేస్తున్నట్లు తెలిపారు. జగ్గయ్యపేట లో జరిగే యోగా డే వివరాలను వివరించారు. 27 తారీకు మార్కెట్ యార్డు ఆవరణలో జరిగే యోగా దినోత్సవం లో పాల్గొనాలన్నారు. యోగాతో మానసిక ప్రశాంతత ఆరోగ్య కరమైన ఆనంద కరమైన జీవన విధానం కొనసాగించవచ్చునని పేర్కొన్నారు.

**ఇనాం భూముల సమస్య త్వరలో పరిష్కారం అవుతుంది**
ఎండోమెంట్ భూముల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో 1000 ఎకరాలు, రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల ఎకరాలలో ఎండోమెంట్ భూములు సంబంధించి రిజిస్ట్రేషన్ నిలిచిపోయాయని అన్నారు. గతంలో 2019లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూముల సమస్య పరిష్కారానికి ఆనాడు ముందుకు రావడం జరిగిందని వివరించారు. అనంతరం గత ప్రభుత్వం ఎండోమెంట్ భూముల విషయంలో సరైన విధంగా స్పందించలేదన్నారు. ప్రస్తుతం ఎండోమెంట్ భూముల కు సంబంధించి రిజిస్ట్రేషన్లు నిలిచిపోవటం వలన ప్రభుత్వానికి కూడా కోట్ల రూపాయల్లో ఆదాయం లేకుండా పోయింది అదే విధంగా ఎండోమెంట్ భూ నివాసితులు రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడం వలన వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారి పిల్లల యొక్క విద్యకు కానీ వైద్యానికి కానీ వివాహాలు చేయటానికి ట్రాన్సాక్షన్స్ నిలిచిపోవడం వలన ఇబ్బందులకు గురవటమే కాకుండా ప్రభుత్వ ఆదాయాన్ని కూడా నష్టం జరుగుతుంది అని అన్నారు. నిషేధిత జాబితాలో ఉన్న భూములను తొలగించడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, షేక్ ఖాసిం, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి, కౌన్సిలర్ గొట్టే నాగరాజు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ మల్లెల కొండయ్య, ముండ్లపాటి ప్రసాద్ మాస్టారు, వత్సవాయి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టూరి రమేష్, నరమనేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిసి రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి

## - లేదంటే బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని చేపడతాం

## - ఈనెల 18న బీసీ రిజర్వేషన్ సాధన కోసం మహాధర్నా

## - బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ



**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 17( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పిస్తూ, జీవో జారీ చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘ నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ ను ఆమోదింప చేయడం హర్షనియమే కానీ,ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా మీనమేషాలు లెక్కించినా కూడా రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడం పట్ల బీసీలందరికీ పలు అనుమానాలు వ్యక్తమౌతున్నాయన్నారు. రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం పై నెట్టేసి, బీసీలకు మొండి 'చేయి ' చూపించి, స్థానిక ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని, ఇది సరికాదని పేర్కొన్నారు. వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకవచ్చి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదింపజేసి, ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తూ జీవో జారీ చేయాలని, లేదంటే స్థానిక ఎన్నికలను నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ బిల్లు చట్టబద్ధత కోసం యుద్ధ ప్రాతిపదికన కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని, కేంద్రం కూడా సానుకూలంగా స్పందించి బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించి, చట్టబద్ధత కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీ రిజర్వేషన్ బిల్లు సాధన కోసం ఈ నెల 18న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మహా ధర్నా చేపట్టనున్నట్లు, బీసీ సంక్షేమ సంఘం నా యకులు, బీసీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహా ధర్నా ను విజయవంతం చేయాలని లక్ష్మీనారాయణ వెల్లడించారు. బి.సి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజ, నాయకులు రాపర్తి రవి, బొమ్మిడి నరేష్ కుమార్, అనుమల్ల సంజయ్ సామ్రాట్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు దండుగుల వంశీ, బండపెల్లి మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేని ఆరోపణలు చేయడమే వైసీపీ నేతల పని

## దిగజారుడు ఆరోపణలు చేస్తున్నారు. దమ్ముంటే రుజువు చేయండి.

## ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ పట్టణం కాకాని నగర్ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు మంగళవారం నాడు తల్లికి వందనంపై బులుగు విషాన్ని ఖండిస్తూ ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ కనీసం తల్లికి కూడా గౌరవం ఇవ్వలేని జగన్ రెడ్డి నేడు తల్లికి వందనం గురించి మాట్లాడడం సిగ్గుచేటు. వైసీపీ పాలనలో రూ.13 వేలు ఇచ్చారు. అంటే రూ.2 వేలు జగన్ జేబుల్లోకి పోయాయా. తాడేపల్లి ప్యాలెస్కు చేరాయా, జగన్ పాలనలో 42 లక్షల మందికి మాత్రమే ఇస్తే కూటమి ప్రభుత్వం 67.27 లక్షల మంది విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తుంది. కుటుంబంలో ఒక్కరికే అనే షరతు పెట్టి పేద, మధ్య తరగతి విద్యార్థులను, వారి తల్లిదండ్రులను జగన్ మోహన్ రెడ్డి మానసికంగా వేధింపులకు గురి చేసిన విషయం వాస్తవం కాదా. 67 లక్షల మంది విద్యార్థుల తల్లులకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నాం. ఇందుకోసం రూ.8,700 కోట్లు విడుదల చేశాం. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని మాట ఇచ్చాం. దానిని నిలబెట్టుకున్నాం. 1వ తరగతిలోనూ, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లోనూ చేరే విద్యార్థులకు కూడా ఈ పథకం అమలు చేస్తాం. వీరు సుమారు 11 లక్షల మంది వరకు ఉన్నారు. వీరి డేటా అప్లోడ్ కాగానే డబ్బులు వేస్తాం. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి నిధులు ఎప్పుడు పడతాయా అని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వేచి చూసేవారు. నేడు పాఠశాలలు ప్రారంభమైన రోజునే విద్యార్థుల తల్లుల ఖాతాల్లోకి నగదు జమయ్యాయంటే విద్యార్థులపట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతోంది. విద్యార్థులు, వారు తల్లిదండ్రులు సంతోషంగా ఉంటే జగన్ రెడ్డి %ڑ% కో మాత్రం కలల్లో నిప్పులు పోసుకుంటున్నారని తంగిరాల సౌమ్య మండిపడ్డారు.

# రాష్ట్ర ప్రయోజనం కూటమి పాలనతోనే సాధ్యం.

## సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వ పాలనకు ఆకర్షితులవుతున్న ప్రజానీకం.

## ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్):** నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కార్యాలయం నందు కంచికచర్ల మండలం వేములపల్లి గ్రామం నుంచి వైయస్సార్ పార్టీని వీడి కూటమి పాలనకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలోకి విచ్చేసిన వేముల నాగరాజు వేముల మహేష్ వేముల మల్లేశ్వరరావు నల్లబోతుల బాలస్వామి, ఆంజనేయులు మరియు వారి అనుచరులతో కలిసి 52 కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి విచ్చేయగా కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు స్థానిక కూటమినేతలతో కలిసి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. గత పాలకులు దాచుకోవటం దోచుకోవటం అనే సిద్ధాంతంతో రాష్ట్రాన్ని లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టేశారు. గత ఐదేళ్ల వైసిపి పాలనలో అభివృద్ధిని అటకెక్కించారు, రాష్ట్ర ప్రజలు విధ్వంసకర రాక్షస పాలనకు చరమగీతం పాడి కూటమి ప్రభుత్వాన్ని అత్యంత మెజారిటీతో గెలిపించారు. వారి నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులలో ఉన్న సూపర్ సిక్స్ హామీలల్లో భాగంగా ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ పార్టీలోకి విచ్చేసిన ప్రతి ఒకరిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాను.

# కంచికచర్ల అగ్నిమాపక కేంద్రాన్ని సందర్శించిన కె చంద్రశేఖర్



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**
కంచికచర్ల పట్టణంలోని అగ్నిమాపక కేంద్రాన్ని రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె చంద్రశేఖర్ మంగళవారం సందర్శించారు. ఆయనకు కార్యాలయ సిబ్బంది ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోం మంత్రి అనిత ఆధ్వర్యంలో 15వ ఆర్థిక సంఘం నిధులు అగ్నిమాపక శాఖ ఆధునీకరణ కోసం కేటాయించడం జరిగిందని తెలిపారు. అందులో మొదటి విడుదల 75 కోట్లు మంజూరు చేయటం జరిగిందని ఈ నిధులు అగ్నిమాపక శాఖ ఆధునీకరణ కోసం, కొత్త స్టేషన్ల నిర్మాణం, కొత్త వాహనాలు, ముఖ్యమైన సామాగ్రి కొనుగోలు చేసి ప్రజలకు మరింత సేవ చేసేందుకు శాఖ డీజీ మద్ది రెడ్డి ప్రతాప్ ఐఏఎస్ మంచి ప్రణాళికతో ప్రజలకు మరింత సేవలందించేందుకు నిమగ్నమయ్యారని తెలిపారు. అలాగే సిబ్బంది సమస్యలను కూడా వారి దృష్టికి తీసుకువెళ్తానని వివరించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల అగ్నిమాపక అధికారి ఏ శివారెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఏడుకొండలు, జిల్లా అధ్యక్షులు రెట్ల నరసింహారావు, జాయింట్ సెక్రెటరీ జి రాజశేఖర్, హోంగార్డు అసిస్టెంట్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈశ్వర్ నాయక్ ను రాష్ట్ర ఎస్టి కార్యదర్శిగా ఎన్నికచేసిన వైఎస్ఆర్ పార్టీ



**బనగానపల్లె జూన్ 17 రిపబ్లిక్ న్యూస్** బనగానపల్లె మండలం చిన్న రాజుపాలెం తాండ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ పార్టీ నాయకుడు ఈశ్వర్ నాయక్ ను వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర %టా% విభాగం కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా వైయస్సార్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనకు ఈ పదవి రావడానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి యువ నాయకుడు కాటసాని ఓబుల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తన మీద నమ్మకంతో తనకు ఇచ్చిన పదవికి న్యాయం చేస్తానని ఈశ్వర్ నాయక్ తెలిపారు.

# శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పై చర్యలు తీసుకోండి

## బిసి జేఏసీ విద్యార్థి నాయకులు

**తాండూరు జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**



తాండూరు పట్టణంలోనీ ఒక బుక్ సెంటర్ లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ యాజమాన్యం తన ప్రతినిధులచే స్కూల్ బుక్స్ ను దగ్గరుండి అమ్ముతున్నారని ఇలాంటి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని బిసి జేఏసీ విద్యార్థి సంఘం నాయకులు తాండూరు ఎంఈఓ వెంకటయ్య కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిసి జేఏసీ విద్యార్థి నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని స్నేహ బుక్ సెంటర్ లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ కు సంబంధించిన ఉపాధ్యాయులు వారి స్కూల్ యొక్క బుక్స్ విద్యార్థుల తల్లిదండ్రులకు వారే అమ్ముతున్నట్లుగా తెలియజేశారు. ఇలాంటి వారి పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంఈఓ వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం వారి ప్రతినిధుల చే బుక్ సెంటర్లో అమ్మడం కూడా విరుద్ధామని ఇలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**

ప్రజా సమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో మొదటి సమావేశం సోమవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తనకు ఫైలు పంపే సమయంలో పూర్తి వివరాలు నమోదు చేయాలని చెప్పారు. ప్రజా సమస్యలు వచ్చినప్పుడు సత్వరమే స్పందించాలని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చ0ద్రశేఖర్, మాధురి, డిఆర్ఎ పద్మజారాణి పాల్గొన్నారు.

## శిరీష కుటుంబాన్ని పరామర్శించిన

# కుప్పం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 17**



నిన్నటి దినం అనగా సోమవారం కుప్పం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష అనేటి మహిళపై అదే గ్రామానికి చెందిన ముని కన్నప్ప కుటుంబ సభ్యులు నలుగురు వ్యక్తులు దాడి చేసి ఆమెను రోడ్డుపై ఆమె చెట్టుకు తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడం అమానుషమైనటువంటి చర్య బాధాకరమైనటువంటి సంఘటన కుప్పం ఏరియా హాస్పిటల్ లో శిరీష చికిత్స పొందుతున్నారు కావున ఈ దినం కుప్పం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల గోపి కుప్పం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిస్వామి కుప్పం మున్సిపల్ పార్టీ అధ్యక్షులు నిజాముద్దీన్ నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఇర్ఫాన్ గుడిపల్లి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణప్ప తదితరులు కుప్పం ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధిత మహిళ ను పరామర్శించి నారు

## శిరీష బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కుప్పం నియోజకవర్గ టిడిపి నాయకత్వం

**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 17**



నిన్నటి దినం అనగా సోమవారం కుప్పం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష అనేటి మహిళపై అదే గ్రామానికి చెందిన ముని కన్నప్ప కుటుంబ సభ్యులు నలుగురు వ్యక్తులు దాడి చేసి ఆమెను రోడ్డుపై ఆమె చెట్టుకు తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడం అమానుషమైనటువంటి చర్య బాధాకరమైనటువంటి సంఘటన కుప్పం ఏరియా హాస్పిటల్ లో శిరీష చికిత్స పొందుతున్నారు కావున ఈ దినం కుప్పం పిఎస్ మునిరత్నం ఆర్టీసీ వైస్ చైర్మన్ అనసూయ కుప్పం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సుగుణమ్మ కడ డైరెక్టర్ నెంబర్ తిరు మంగళం మున్సిపల్ ఇంచార్జ్ శారద వసంతమ్మ కళావతి తదితరులు కుప్పం ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధిత మహిళ ను పరామర్శించి నారు

## శిరీష కుటుంబ సభ్యులను పరామర్శించిన బహుజన సేన రాష్ట్ర నాయకత్వం



**కుప్పం (రిపబ్లిక్ న్యూస్) జూన్ 17**

బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు అన్నగారు ఆదేశాల మేరకు రాష్ట్ర కార్యదర్శి మరియు జిల్లా ఉపాధ్యక్షులు బహుజనసేన నాయకులు కుప్పం ప్రభుత్వ హాస్పిటల్ చికిత్స పొందుతున్న శిరీష గారి పరామర్శించడానికి వెళ్లడం జరిగినది నిన్నటి దినం అనగా సోమవారం కుప్పం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన శిరీష అనేటి మహిళపై అదే గ్రామానికి చెందిన ముని కన్నప్ప కుటుంబ సభ్యులు నలుగురు వ్యక్తులు దాడి చేసి ఆమెను రోడ్డుపై ఆమె చెట్టుకు తాళ్లతో కట్టేసి విచక్షణ రహితంగా కొట్టడం అమానుషమైనటువంటి చర్య బాధాకరమైనటువంటి సంఘటన కుప్పం ఏరియా హాస్పిటల్ లో శిరీష చికిత్స పొందుతున్నారు కావున ఈ దినమున బహుజన సేన రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప మరి చిత్తూరు జిల్లా బహుజన సేన ఉపాధ్యక్షులు ఎన్ కుమార్ బహుజన సేన సంస్థ తరపున బాధితురాలు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు మరియు ఇలాంటివి ఎక్కడ జరిగిన వెంటనే అక్కడ బహుజన చేయనా చేరుకుంటుందని తెలియజేశారు న్యాయం జరిగేదాకా బహుజనసేన మీకు అందుబాటులో ఉంటాం భరోసానింపారు అందరూ కుప్పం ఏరియా ఆసుపత్రికి వెళ్లి బాధిత మహిళ ను పరామర్శించి నారు



# అక్రమ ఇసుక రవాణా పై చర్యలు తీసుకోండి

### పగలు రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా ఇసుక రవాణా

### సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

**వికారాబాద్ జిల్లా జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**



రాత్రి, పగలు తేడా లేకుండా వందల సంఖ్యల ట్రాక్టర్లతో అక్రమ ఇసుక రవాణా చేస్తూ స్థానిక ప్రజలను ఇబ్బంది పెడుతున్న వారిపై తక్షణమే చర్యలు తీసుకొని ఇసుక నియంత్రణ చేయాలనితాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ బీజేపీ నాయకులు ఫిర్యాదు చేశారు. మంగళవారం తాండూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ను బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, మాజీ ఫ్లోర్ లీడర్ అంతారం లలిత మీడియా తో మాట్లాడుతూ పట్టణంలోని కాగ్నా నది నుంచి ఇసుకాసురులు రాత్రి, పగలు తేడా లేకుండా వందల సంఖ్యల ట్రాక్టర్లతో ఇసుక రవాణా చేస్తున్నారని ఆరోపించారు. ప్రశ్నించే వారిని ఎవరికి ఏం చెప్పుకుంటారో.. చేసుకోండని బెదిరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. రాత్రి వేళలో మరి డాక్టర్ల రవాణాతో స్థానిక ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నారని అన్నారు. ఇట్టి వారి పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు తెలియజేయమని తెలిపారు . ఈ కార్యక్రమంలో , పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, ఉపాధ్యక్షులు మంతటి రాజు, తదితరులు ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి. బషీర్

### - లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 17( రిపబ్లిక్ న్యూస్)**




పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, ప్రతి పేదవాని సొంతింటి కల నెరవేర్చందుకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎండి. బషీర్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చెప్పట్టిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అదేశాల మేరకు ఎండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఎండి బషీర్ ఆధ్వర్యంలో 28 మంది లబ్ధిదారులకు స్థానిక ఎంపీడీఓ యు.నరేష్ కుమార్ మంజూరి పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేదోడి సొంత ఇంటి కలను నిజం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ లకు లబ్ధిదారులంతా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంపీఓ శ్రీనివాస్,గ్రామపంచాయితీ కార్యదర్శి ప్రభాకర్, కాంగ్రెస్ నాయకులు ఎండి. అభి, పొట్లపల్లి సత్యనారాయణ రావు, తోడేటి బాలింగం గౌడ్, మంతెన నర్సయ్య, దేవి రవీందర్, మంతెన లక్ష్మణ్, గంగాధర్, శ్రీనివాస్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**సంగారెడ్డి/ బాన్సువాడ జూన్ 18రిపబ్లిక్ న్యూస్**



ఇటీవల టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకం ఆయిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ మరియు పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ( గ్రామీణ నీటి సరఫరాతో సహా, స్త్రీ శిశు సంక్షేమం, మంత్రివర్యులు సీతక్క గారికి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీతక్క గారికి పుష్పగుచ్చం అందించారు. తనకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదములు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సీతక్క కోరినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. కామారెడ్డిలో పార్టీ పరిస్థితిని సీతక్క అడిగి తెల్సుకున్నారని తెలిపారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రత్యేక నిధులు ఇవ్వాలని కోరగా, మంత్రివర్యులు సీతక్క, సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

### రైతు భరోసా డబ్బులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రా పటానికి పాలాభిషేకం చేసిన

# కల్హేర్ మండల కాంగ్రస్ పార్టి నాయకులు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**



నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల కేంద్రంలో మన ప్రియతమ నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రైతుల కు పంట పెట్టుబడి సాయం కోసం వర్షాకాలం పంటలపెట్టుబడి కోసం నిన్న బటన్నొక్కి రైతుల ఖాతాలో జమ చేస్తున్నారు .మన కాంగ్రెస్ పార్టి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం,ప్రజాప్రభుత్వం అనినిరూపించడం జరిగింది. ప్రతి రైతుల ఖాతాల్లో 9రోజులపాటు జామకనున్నాయి. ఇందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం 9వేల కోట్ల రూపాయలు ఇప్పటికే విడుదల చేసింది . రైతు భరోసా డబ్బులను రైతులు సద్వినియోగం చేసుకోగలరు. ఈ సందర్భంగా నాయకులూ, రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. రైతు భరోసా డబ్బులను విడుదల చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుతూ మండల కేంద్రమైన కళేహేర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టి అధ్యక్షుడు అధ్యక్షుడు బూర్గుల పోచయ్య గారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది .ఈకార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ సయ్యద్ ఫయ్యుమ్, మండల సీనియర్ నాయకుకు జి. దేవదాస్, మైపాల్ రెడ్డి , సత్యా గౌడ్, రవీందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, సంగమేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్, పిట్ల. శంకర్, రవీందర్, అనిల్, నాయకులు, రైతులు పాల్గొన్నారు

# నాటు సారాయి పై దాడులు



**ఓర్వకల్లు మండలం 17 రిపబ్లిక్ న్యూస్**

మంగళవారం నాడుగుంతం తాండ గుడుంబాయి తండా లో నాటు సారా తవరాలపై ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు ఇందులో భాగంగాబెల్లం ఊట800 లీటర్ల ధ్వంసం చేశారు ఇన్స్పెక్టర్ చంద్రహాస్ మరియు ఇన్ పోస్ట్ మెంట్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఎస్సైలు నవీన్ బాబు మధుసూదన్ మరియు తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి వల్లూరు క్రాంతి కి శుభాకాంక్షలు తెలియజేసిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఈరోజు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు నిర్వర్తించి అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్ ల బదిలీ ప్రక్రియ లో బాగంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ డైరెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీమతి వల్లూరు క్రాంతి గారినీ ఈరోజు వారి కార్యాలయంలో కలిసి వీడ్కోలు మరియు శుభాకాంక్షలు తెలిపిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .

# ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టేట్ 2 ,4 ర్యాంక్ విద్యార్థినులలను సన్మానించిన

### డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**

నారాయణఖేడ్ మున్సిపల్ కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ లో సెకండ్ మరియు ఫోర్త్ ర్యాంకు సాధించిన నారాయణఖేడ్ పేరును రాష్ట్రస్థాయిలో తీసుకువచ్చిన వై.నికిత, శ్రీ సంహిత వారికి శాలువాతో సన్మానం చెసి స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన లిడీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి వారితోపాటు అధ్యాపక బృందం రవికిరణ్,కిషోర్ ,సంతోష్,నరసింహారెడ్డి.రవీందర్ నాయకులు అర్జున్ మాజీ ఎంపీటీసీ,కిషన్ రాథోడ్ ,బీ రాజు, తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా స్పోర్ట్స్ స్కూల్ లో ప్రవేశానికి ఎంపికలు

### జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్స్ లో 4వ తరగతిలో ప్రవేశానికి ఎంపిక నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ప్రావిణ్య0 తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రవేశాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ హకీంపేట, ఆదిలాబాద్ క్రీడా పాఠశాలల్లో బాలికలకు 20 సీట్లు చొప్పున ఉన్నాయని చెప్పారు. ఈనెల 25, 26వ తేదీలో జిల్లా స్థాయి ఎంపికలు సంగారెడ్డిలో జరుగుతాయని పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లా లో రాజీవ్ యువ వికాసం అమలు చేయాలని వినతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**

అర్హులైన దళిత యువకులందరికీ రాజీవ్ యువ వికాసం వర్తింపచేయాలని కోరుతూ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారికి మంగళవారం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు. జిల్లా అధ్యక్షుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేలా చూడాలని కోరారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన దళిత బంధు కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# గత వారం రోజులుగా జిల్లాలో విస్తృతంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు

**సరైన ధ్రువపత్రాలు లేని 83 మోటార్ సైకిళ్లు, అక్రమ మద్యం 114 క్వాటర్ బాటిల్లు, 03 ఆటోలు, 10 బీరు బాటిల్లు స్వాధీనం**

**శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారని భరోసా కల్పించేందుకే కార్డెన్ అండ్ సెర్చ్**

**జిల్లాలో చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి పోలీస్ యంత్రాంగం**

**శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక - జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

**నంద్యాల క్రైం, జూన్ 17, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు మంగళవారం కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్డెన్సర్చ్ లో భాగంగా అనుమానితులు, నేరచరిత్ర గలవారు,రౌడీషీటర్లు మొదలగు వారి ఇళ్లలో సోదాలు నిర్వహించి అక్రమ మద్యంతో పాటు సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది.అనుమానితుల వేలిముద్రలను ఇరు ఏదైనా నేరంలో పాల్గొనారనే అనుమానంతో మొబైల్ సిస్టం చెక్ డివైస్ పరికరం ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా 83 సరైన ధ్రువపత్రాలు లేని మోటార్ సైకిళ్లు, అక్రమ మద్యం 114 క్వాటర్ బాటిల్లు, 03 ఆటోలు, 10 బీరు బాటిల్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలను నివారించడమే లక్ష్యంగా, గ్రామాలలో ఎలాంటి గొడవలు అల్లర్లు జరగకుండా నివారించుటకు, పోలీసులు ప్రజల కొరకు ఉన్నారనే భరోసా కల్పించడం కొరకు ఈ కార్డెన్ అండ్ సర్చ్ ఆపరేషన్ లు తరచూ నిర్వహించడం జరుతుందని





తెలిపారు. కార్డెన్ అండ్ సర్చ్ అనంతరం గ్రామాలలో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి ఎలాంటి గొడవలకు అల్లర్లకు వెళ్లకుండా ఐకమత్యంగా జీవించాలని, ఏదైనా సమస్య ఉంటే ముందుగా పోలీసు వారిని సంప్రదించాలని తద్వారా సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉందని, ప్రస్తుతం సమాజంలో జరిగే సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించడం జరిగింది. అంతేకాక అత్యవసర సమయంలో వినియోగించవలసిన టోల్ ఫ్రీ నంబర్ల గురించి అనగా మహిళలకు వివరిస్తూ చైల్డ్ మ్యారేజ్ కు సంబంధించి 1098, సైబర్ క్రైమ్ కు సంబంధించి 1930, ఏ ఎమర్జెన్సీ డయల్ 100,112, నంబర్లకు కాల్ చేసి సహాయం పొందవచ్చునని తెలియజేశారు.

# మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దండి

**మహిళల ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటు అందించండి**

**ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించండి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, జూన్, 17, రిపబ్లిక్ న్యూస్ :-**
మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్ది వారి ఆర్థిక స్వలంబనకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మెప్మా పిడి, మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. మెప్మా ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక లక్ష్యం 221 యూనిట్ల నెలకొల్పనకు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. నంద్యాల మున్సిపాలిటీలో 111, ఆళ్లగడ్డలో 24, ఆత్మకూరులో 19, బేతంచెర్లలో 17, డోన్ లో 26, నందికొట్కూరులో 24 యూనిట్లను స్థాపించి మహిళల జీవనోపాధి, ఆర్థిక స్వాలంబనకు తోడ్పాటును అందించి ప్రోత్సహించాలని



కలెక్టర్ మున్సిపల్ కమీషనర్లు, మెప్మా అధికారులను ఆదేశించారు. అలాగే ఓఎన్డిసి సైట్ లో స్వయం సహాయక సంఘాల మహిళలు విక్రయించే ఉత్పత్తులను పెద్ద ఎత్తున ప్రోత్సాహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు బ్యాంకర్లు రుణాలు అందించడంలో కూడ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు.

# 5 సం. లు,15 సం.లు వయసు దాటిన విద్యార్థుల ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి

**5 సం.లు 15సం.ల వయసు వారు ఉచితంగా అప్డేట్ చేసుకోవచ్చు -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి, జూన్, 17, రిపబ్లిక్ న్యూస్:-**
ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ కు సంబంధించి 5 సం.లు, 15 సం.లు దాటిన పిల్లలు తప్పనిసరిగా బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో డిఎల్ఎఎంసి (జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో డిఎల్డిఓ శివారెడ్డి, జిఎస్డబ్ల్యూఎస్ సమన్వయకర్త ఖాదర్, ఆధార్ రీజినల్ కార్యాలయ సిబ్బంది దామోదర్, ఎల్డిఎం రవీంద్ర కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లీలావతి, డిఎంహెచ్ఓ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఆధార్ ఉన్న చిన్నారులు తప్పనిసరిగా రెండు సార్లు (5సం.ల నుండి 7సం.లు, 15సం.లు నుండి 17 సం.లు మధ్యలో) ఉన్న వారు తప్పనిసరిగా




ఆధార్ అప్డేట్ చేయాలన్నారు. 5 సం.లు, 15 సం.లు దాటిన చిన్నారులు ప్రతి ఒక్కరూ ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ తప్పనిసరి చేసుకోవాలన్నారు. అందుకు 5సం.లు, 15సం.ల వయస్సు వారు ఉచితంగా బయోమెట్రిక్ అప్డేట్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు పోటీ పరీక్షలు వ్రాసే అవకాశం వున్న నేపథ్యంలో తప్పనిసరిగా ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ చేసుకునేలా వారికి అవగాహన కల్పించాలని డిఈఓను కలెక్టర్ ఆదేశించారు. 7 సం. లు, 17 సం. లు దాటిన చిన్నారులు/విద్యార్థులు వంద రూపాయల రుసుం చెల్లించి ఆధార్ అప్డేట్ చేసుకోవాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో ఆధార్ సెంటరు ఏర్పాటు చేయడానికి గాను అవసరమైన శిక్షణను ఎస్విఆర్ ఇంజనీరింగ్ లో ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని పోస్టల్ అధికారులను ఆదేశించారు. అప్పుడే పుట్టిన నవజాత శిశువులు ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయిన వెంటనే తాత్కాలిక జనన ధృవీకరణ పత్రం అందజేసేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా స్త్రీ శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖలు సమన్వయంతో చంటి పిల్లలు (0-5సం.లకు) సంబంధించిన వివరాల్లో వ్యత్యాసాలు లేకుండా చూడాలని సంబధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆధార్ కేంద్రాల నిర్వహణ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఎల్డిఎంను కలెక్టర్ ఆదేశించారు.

# సుగాలి మెట్ట ఏపీ మోడల్ స్కూలును ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మోడల్ స్కూలులో ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులకు ఉద్భోధించిన కలెక్టర్**

**పాఠశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూరుస్తాం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**పాణ్యం , జూన్ 16, రిపబ్లిక్ న్యూస్ :**
పాణ్యం మండలం సుగాలి మట్ట ఏపీ మోడల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ పాఠశాలలోని విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తూ విద్యాభ్యాసం, పాఠశాలలోని సౌకర్యాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, అప్రోచ్ రోడ్డు సమస్యగా ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాలలోని విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రయోగశాలలోని అన్ని పరికరాలు ఉన్నాయా లేదా సంబంధిత వివరాలపై ఆరా తీశారు. మోడల్ పాఠశాలతో పాటు చుట్టూ పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలకు అవసరమైన త్రాగునీటి వసతి, సీసీ రోడ్డు తదితర సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పదవ తరగతి గదిని పరిశీలిస్తూ విద్యార్థులతో ముచ్చటిస్తూ ఉపాధ్యాయురాలిగా మారి ఇంగ్లీష్ క్లాస్ తీసుకొని పాఠ్యాంశాలపై ఎలా ఆలోచించాలి, భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం కావాలి తదితర అంశాలపై విద్యార్థులకు ఉద్భోదించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ ఆహార పదార్థాలను పిల్లలకు తినిపించారు. వంటశాల, స్టోర్ రూంలో నిల్వ ఉన్న సరుకులు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు ప్రతిరోజు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టికాహార పదార్థాలను అందించాలని సూచించారు. ఏపీ మోడల్ స్కూల్ ఏమైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపాల్ ను, ఎంఈఓ ను కలెక్టర్ ఆదేశించారు.



# చట్ట ఉల్లంఘన చేసిన పాఠశాలలపై చర్యలకు రంగం సిద్ధం

**ఆర్ టి ఈ12(1)C ఉచిత అడ్మిషన్ ఇవ్వని పాఠశాలలకు నోటీసులు**

**-జిల్లా విద్యాధికారి శ్యాముల్ పాల్**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 17)**
కర్నూలు జిల్లా నందు గల ప్రైవేటు పాఠశాలల్లో విద్యా హక్కు చట్టం -ఆర్టిఈ 12 (1)C ఉచిత అడ్మిషన్ ల కొరకు 2289 సిట్లు లాటరి ద్వారా 384 పాఠశాలలకు గత నెల 28 తేది ప్రకటించగా అందులో కేవలం 122 పాఠశాల లు మాత్రమే 1110 అడ్మిషన్ లు ఇచ్చారు. మిగిలిన 1179 అడ్మిషన్ లు వివిధ కారణాలతో, విద్యార్థుల తల్లిదండ్రులను పీజులు డిమాండ్ చేస్తున్నారని, తల్లి దండ్రులో అడ్మిషన్ వద్దు అని చెప్పారని అడ్రస్స్ పేర్లు తప్పుందని, ప్రతి సోమవారం జరిగే పి జి ఆర్ ఎస్ కార్యక్రమములో కూడా



కలెక్టర్ గారికి పలు ఫిర్యాదులు అందాయి. ఇచ్చిన సమయం (10.06.2025) లో తల్లిదండ్రులు అడ్మిషన్ అడిగినా ఇవ్వకుండా, సమయం పూర్తి అయిందని 262 పాఠశాలలు నిరాకరించడం జరిగింది. అట్టి పాఠశాలలు విద్యాహక్కు చట్టాన్ని ప్రత్యక్షంగా ఉల్లంఘించడమే అవుతుందని, ఉత్తర్వులు అమలు చేయని పాఠశాలలపై తగిన చర్యలు తీసుకొనేందుకు 262 పాఠశాలలకు ముందుగా నోటీసులు ఇస్తున్నామని జిల్లా విద్యాధికారి శ్యాముల్ పాల్ తెలియజేసారు. సహేతుకమైన కారణం చూపని పాఠశాలలపై ఎలాంటి చర్యలు తీసుకోవడానికి వెనుకాడమని ఈ సందర్భంగా తెలియజేసారు.

# మైనర్ బాలికపై అత్యాచారం కేసులో ముద్దాయికి 20 సంవత్సరాలు జైలు శిక్ష, 25,000/-జరిమాన

**నంద్యాల క్రైం, జూన్ 17, (రిపబ్లిక్ న్యూస్):** ఫిర్యాది కూతురిని ముద్దాయి ప్రేమిస్తున్నాను అని, పెళ్లి చేసుకుంటాను అని చెప్పి నమ్మించి మాయ మాటలు చెప్పి,ఫిర్యాది లేనప్పుడు ఆమెతో శారీరకంగా అనుభవించేవాడని, ఫిర్యాదికి తన కూతురు కడుపు నొప్పి వస్తుంది అని చెప్పగా,నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి నందు చూపించాగా అమ్మాయి గర్భవతి అని తెలియడంతో దీనికి కారణం ముద్దాయి అని ఫిర్యాది ఇచ్చిన రిపోర్ట్ మేరకు ఎస్ఐ జగన్మోహన్ ఎఫ్ఐఆర్ నమోదు నమోదు చెయ్యడం జరిగింది. అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్స్ అయిన మహేశ్వర రెడ్డి ఎస్డిపిఓ అన్నీ కోణాల్లో క్షుణ్ణముగా దర్యాప్తు చేసి, ముద్దాయి అయిన తెలుగు గంగాధర్ ను అరెస్ట్ చేసి, రిమాండ్ పంపగా, తదనంతరం అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ శృతి దర్యాప్తు కొనసాగించగా, వారి తదనంతరం అప్పటి సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ శ్రీనివాసరావు, 12.06.2023 వ తేదీన గౌరవ జిల్లా



సెషన్ జడ్జ్ కర్నూలు పోస్కో కోర్ట్ నందు మొత్తముగా 20 మంది సాక్షులతో చార్జి షీట్ ఫైల్ చెయ్యడం జరిగింది. సదరు కేసుపై నంద్యాల జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ అధిధిరాజ్ సింగ్ రాణా ఆత్మకూరు డి.ఎస్.పి రామంజి నాయక్ గ పర్యవేక్షణలో ఆత్మకూర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేశ్ కుమార్ రెడ్డి వెలుగోడు ఎస్ఐ సురేష్ బాబు ఆద్వర్యంలో వెలుగోడు పోలీసు వారు సరైన సాక్షాదారాలను కోర్టుకు సమర్పించగా సదరు కేసుకు సంబందించి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఫోక్స్ కోర్టు శ్రీనివాసులు వాదనలు వినిపించగా గౌరవ జిల్లా, సెషన్స్ జడ్జి ఫోక్స్ కోర్ట్ కర్నూల్ వారు విచారణ అనతరం నేరం రుజువు కావడంతో ముద్దాయికి 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు 25000/- రూపాయల జరిమానా విదిస్తూ తీర్పు వెలువరించటమైనది. క్రమము తప్పకుండా సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్, ద్వారా హాజరు పరచేలా చేసిన ఆత్మకూర్ రూరల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అయిన సురేష్ కుమార్ రెడ్డి, వెలుగోడు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సురేష్, వెలుగోడు కోర్ట్ హెడ్ కానిస్టేబుల్: పురుషోత్తం రావు, జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ప్రత్యేకముగా అభినందించారు.

# నాటు సారా స్థావరాలపై ఆకస్మిక దాడులు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 17)**
ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కర్నూలు వారి ఆదేశాల మేరకు నవోదయం కార్యక్రమంలో భాగంగా ఓర్వకల్లు మండలం గుడుంబాయి తాండ మరియు గుమితం తండాలలో నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించడం జరిగినది. ఈ దాడులు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కర్నూలు మరియు జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కర్నూలు వారి ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం



జరిగినది ఈ దాడులలో సుమారు 800 లీటర్ల నాటు సారాకు ఉపయోగపడు బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగినది. ఈ దాడులలో ప్రొ హిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ కృష్ణ ఎస్సైలు నవీన్ బాబు, మధుసూదన్ మరియు సిబ్బంది ఈరన్న,చంద్రపాల్, రామచంద్ర, సూర్యనారాయణ, వెంకటరాముడు, మధుసూదన్ రెడ్డి మరియు రాజశేఖర్ పాల్గొన్నారు

ప్రజా దిన పత్రిక రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన
సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న
ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో
స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను.
ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం
చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు
కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల
నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# మానవుడు ప్రకృతి యజమాని కాదు.. ధర్మకర్త మాత్రమే

**దాన్ని సంరక్షిస్తే... అది మనల్ని సంరక్షిస్తుంది -ఏఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వై.వి మల్లారెడ్డి**










**అనంతపురం, జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్ ):** మానవుడు ప్రకృతికి యజమాని కాదు... ధర్మకర్త మాత్రమే' అని వక్తలు పేర్కొన్నారు. ఎఎఫ్ ఎకాలజీ ఆధ్వర్యంలో నగరంలోని పంగల్ రోడ్డు వద్దనున్న ఆర్డిటీ ఇన్‌క్లూజీవ్ హైస్కూల్ ఆవరణంలో ' ప్రపంచ కరువు, ఏడారి నివారణ దినోత్సవం' మంగళవారం నిర్వహించారు.. ఈ సందర్భంగా జరిగిన సదస్సులో ఎఎఫ్ ఎకాలజీ డ్కెరెక్టరు వైవి.మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రకృతికి మానవుడు యజమాని కాదని..ధర్మవ కర్తయేనని పేర్కొన్నారు. ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందన్నారు. ప్రకృతిలో అసమతుల్యత ఏర్పడటం ద్వారా నేడు అనేక విపరిణామాలను ఎదుర్కొకావాల్సి వస్తోందన్నారు. వాతావరణంలో మార్పులు, ఆహార కాలుష్యం వలన ఏర్పడుతున్న అనారోగ్య సమస్యలు అనేకమున్నాయన్నారు. ఈ సమస్యలను ప్రకృతి వ్యవసాయం ద్వారా చాలా వరకు ఎదుర్కొనేందుకు వీలుందన్నారు. ఆ దిశగానే ఎఎఫ్ ఎకాలజీ పనిచేస్తోందని వివరించారు. జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మాలోల మాట్లాడుతూ కోవిడ్ సమయం నుంచి ప్రజల ఆరోగ్యాల పట్ల అప్రమత్తత పెరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పంటల సాగుపై ఆసక్తి పెరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఇచ్చిన సందేశాన్ని ఆయన చదవి వినిపించారు. వాతావరణ మార్పులు, ఏడారి నివారణ కింద ఎఎఫ్ ఎకాలజీ చేస్తున్న కృషిని అభినందించారు. వారికి మద్దతు ఉంటుందని ఈ సందేశంలో తెలియజేశారు. వ్యవసాయ పరిశోధాన సంస్థ ప్రిన్సిపాల్ సైంటిస్టు విజయ శంకర్ బాబు మాట్లాడుతూ హరిత విప్లవం తరువాత దిగుబడులు పెంచే క్రమంలో పెద్దఎత్తున రసాయనాల వాడకం పెరిగిందన్నారు. తద్వారా భూమి, నీరు కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం పడుతోందన్నారు. కరువు అన్నది తక్కువ వర్షపాతం నమోదవడమే కాదు... భూసారాన్ని కూడా దెబ్బతీస్తుందన్నారు. రైతు సాధికార సంస్థ ఛీఫ్ టెక్నాలజీ ఆఫీసరు లక్ష్మానాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను రైతులకు తెలియజేయడం జరుగుతోందన్నారు. సీజన్‌కు ముందే లోత్కైన దుక్కులు చేసుకోవడం ఎటిఎం లాంటివన్నారు. పడిన వర్షాన్ని భూమిలో ఇంకి భూసారాన్ని కాపాడటానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నీరు, మట్టి, కొండలను కాపాడటం ద్వారా ప్రకృతి సమతుల్యతను కాపాడగలమని ఎఫ్ఇఎస్ హెడ్ భక్తర్ వలి తెలిపారు.

ఈ కార్యక్రమంలో రెడ్స్ డ్కెరెక్టరు భానుజ, జిల్లా ఉద్యానవన అధికారి సుబ్రమణ్యం, ఎఆర్ఎస్ సైంటిస్టు మాధవీలత, రైతులు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, చందోల్ కుమార్, మునెమ్మ, మహాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీల వితరణ

**చైర్ పర్సన్ డాక్టర్.ఎస్.నిర్మలమురళి**



**అనంతపురం అర్బన్ జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్ ):** నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ .డాక్టర్. ఎస్.నిర్మలమురళి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీల వితరణ చేశారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్.ఎం.ఓ డాక్టర్ జి.హేమలత సమక్షంలో రూ.12 వేలు విలువచేసే కుర్చీలను ప్రభుత్వ ఆసుపత్రికి నిర్మలమురళి అందించారు. ఈ సందర్భంగా నిర్మలమురళి మాట్లాడుతూ ట్రస్ట్ సభ్యులు వాణిశ్రీ ,బద్రీనాథ్ వారి పెళ్లి రోజు , వాణిశ్రీ పుట్టినరోజును పురస్కరించుకొని వారి సహకారంతో 6 ప్లాస్టిక్ చైర్స్, 50 ప్లాస్టిక్ స్టూల్స్, ఇచ్చామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి సుదూర ప్రాంతాల నుంచి ఎంతోమంది ప్రజలు వస్తుంటారని వారు ప్రభుత్వాసుపత్రిలో ఉండాల్సి సమయాల్లో సహాయకులకు కూర్చోవడానికి ఈ కుర్చీలు ఉపయోగపడతా యన్నారు.వైద్య సిబ్బంది సమావేశాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి కుర్చీలను వితరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ ఆసుపత్రికి ఏదో ఒక వస్తువు రూపంలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఏడాది కాలంలో 4 పంచాయతీల్లో రూ.10 కోట్లతో అభివృద్ధి

**అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్**





**అనంతపురం, జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అర్బన్ నియోజకవర్గంలోని 4 పంచాయతీల్లో పది కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం అనంతపురం ఎంపీడీఓ కార్యాలయంలో రూరల్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.నాలుగు పంచాయతీల పరిధిలో నెలకొన్న సమస్యలు, చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల గురించి కూడా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే 10 కోట్ల రూపాయలతో నాలుగు పంచాయతీల్లో సీసీ రోడ్లు వేసినట్లు తెలిపారు. మరో ఆరు కోట్ల రూపాయల పనులు ప్రతిపాదనలు పంపించామన్నారు. రోడ్లు, డ్రైనేజీలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు 22 కోట్ల రూపాయలతో పనులు అంచనాలు వేస్తున్నామని చెప్పారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో లక్ష మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. అందుకనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. పంచాయతీ పరిధిలోని పాఠశాలలను కూడా అభివృద్ధి చేస్తున్నామన్నారు. గతంలో కంటే భిన్నంగా ఇప్పుడు మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని సరఫరా చేస్తున్నట్లు వివరించారు. నాలుగు పంచాయతీల పరిధిలో ఎలాంటి సమస్య ఉన్నా.. తన దృష్టికి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ప్రజలు తీసుకురావచ్చని దానిపై వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు.

# దివ్యాంగుల సమస్యలపై సంగారెడ్డి ఎస్పీకి వినతి పత్రాన్ని అందజేసిన సంగారెడ్డి జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 18రిపబ్లిక్ న్యూస్**

దివ్యాంగుల హక్కుల చట్టం (%ౌాషణాూష్% - 2016) మరియు వృద్ధుల సంక్షేమ చట్టం (%వీఔూజాూష్% - 2007) ని జిల్లాలో కఠినంగా అమలు చేయాలని కోరుతూ, తెలంగాణ వెన్నెముక గాయ %స్త్ర%అధ్యక్షులు షఫీ, దివ్యాంగుల సంక్షేమ సంఘము వారు సంగారెడ్డి జిల్లా పోలీస్ అధికారి (%ూా%) శ్రీ పరితోష్ పంకజ్ గారికి విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ మెమో నెం: 871/%ూ=ూ+.××%(1)/2025, తేదీ: 16-05-2025 ప్రకారం, అన్ని పోలీస్ స్టేషన్లు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో దివ్యాంగులకు సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందనీ ఆయన పేర్కొన్నారు. దీనివల్ల వారు ఎలాంటి ఆధారం సహాయమూ లేకుండా స్వాతంత్రంగా పోలీస్ స్టేషన్‌లకు వచ్చే అవకాశం కలుగుతుందని తెలిపారు.ఈ నేపథ్యంలో దివ్యాంగుల సంఘ నాయకులు మూడు ముఖ్యమైన అంశాలను జిల్లా



ఎస్పీ పరదోషి పంకజ్ గారి దృష్టికి తీసుకొచ్చారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వద్ద వీల్‌చైర్ వినియోగదారుల కోసం ర్యాంపు లు మరియు ఇతర ప్రవేశ సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలి విజ్ఞప్తి చేశారు.%ౌాషణ% చట్టం మరియు %వీఔూజ% చట్టంపై పోలీసు సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.పోలీసు స్టేషన్లలో దివ్యాంగులు మరియు వృద్ధుల హక్కులపై అవగాహన పోస్టర్లను ప్రదర్శించాలని ఎస్పీని వేడుకున్నారు."ప్రవేశానికి అవకాశం కల్పించడం అనేది దివ్యాంగులకు మానవ హక్కు మాత్రమే కాదు, న్యాయపరమైన హక్కు కూడా అని ప్రజా సేవా కేంద్రాలుగా నిలిచే పోలీస్ స్టేషన్లు అందరికీ సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి" అని దివ్యాంగుల నాయకులు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అవసరమైతే, దివ్యాంగుల సంఘాలుగా తాము సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని దివ్యాంగుల సంఘం వారు వెల్లడించారు. జిల్లా ఎస్పీని కలిసిన దివ్యాంగుల బృందంలో దివ్యాంగ సంఘ నాయకులు రామ్ శెట్టి. అమిదిపురం మహేష్ కుమార్, శేగ్గరి వెంకటేషం,డి. పోచయ్య, డి.ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన ఆరోగ్యం యోగాతో సాధ్యం

**జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్**





**అనంతపురం అర్బన్ జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్) :** జిల్లా విద్యుత్ శాఖ ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ మరియు వాణిజ్య పన్నుల శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ మెరుగైన ఆరోగ్యం యోగాతో సాధ్యమని పేర్కొన్నారు. ప్రజలందరి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని యోగ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని, అందరూ కూడా తమ ఆరోగ్యం కోసం యోగ చేసుకొని శారీరక, మానసిక ఆరోగ్యం పొందాలని కోరారు. అనంతరం ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.లాల్యా నాయక్, డెమో త్యాగరాజ్ ,డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వివేకానంద యోగ కేంద్రము రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, నవోమి, తదితరులు పాల్గొని యోగాసనాలు చేశారు.ఈ సందర్భంగా డియంహెచ్ఓ మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయడం సంతోషకరమన్నారు. సమాజంలో వున్న ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని ఒక నెల రోజులు పాటు నిర్వహించి ప్రజలందరికి నిత్య జీవితంలో యోగ ఒక భాగం చేయాలన్నారు. అందరూ యోగాను సాధన చేయాలని, యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ , యోగాంధ్ర జిల్లా నోడల్ అధికారి డా.ఈబి.దేవి, విద్యుత్ శాఖ డైరెక్టర్ టెక్నికల్ గురవయ్య ,వాణిజ్య పన్నుల స్టేట్ జిఎస్టి జాయింట్ కమిషనర్ శేషాద్రి, డిప్యూటీ కమిషనర్ మురళి మనోహర్ రావు, ఏసిలు నరసింహులు, సోనియా తార, డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ బియన్ సుబ్బన్న, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ అధికారులు గ్రామమాల్లో డ్రైనేజీలు తాగునీరు సమస్యలు చేపట్టాలి.

**దేవనకొండ జూన్ 17 ( రిపబ్లిక్ న్యూస్ ) :**

దేవనకొండ మండలంలోని పలు గ్రామాలలో తాగునీరు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లమీద నడిచే పరిస్థితి లేదని చిన్న వర్షానికి మడుగుల వలె గుంతలలో నీళ్లు నిలిచి నడవలేని పరిస్థితి ఉంటుందని పేర్కొన్నారు మురుగునీరు డ్రైనేజీ సమస్యలు గ్రామాల్లో తీవ్రంగా ఉన్నాయని తెలిపారు వెంటనే పలు గ్రామాల్లో ఉన్నటువంటి రోడ్లు మరమ్మతులు మరియు కుంకనూరు బీసీ కాలనీలో గల కాలువల పునః నిర్మాణం చేపట్టాలని,




కేవలం బిల్లులు కోసం కాకుండా పూర్తి అభివృద్ధి చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి కే.శ్రీనివాసులు, డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు మహేంద్ర డిమాండ్ చేశారు. శ్రీనివాసులు, మహేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్నటువంటి సమస్యలు డ్రైనేజ్ సమస్య గ్రామాల్లో తీవ్రంగా ఉందని ఉందంటూ గ్రామాల్లో ప్రజలు తిరగలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు అపరిశుభ్రత వలన మలేరియా డెంగీ తదితరు సీజనల్ వ్యాధులు వస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికే చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పేర్కొన్నారు కావున తాగునీరు డ్రైనేజీ సిసి రోడ్ల సమస్యలు పరిష్కరించాలని వారు అనంతరం ఈ కార్యక్రమానికి నాయకులు మండల సహాయ కార్యదర్శి మహేంద్ర, మురళి, హనుమంతు, చిన్న, రవి కృష్ణ, తదితరులు డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

# వినూత్న విధానాలతో గాలి నాణ్యతను పెంచుదాం

**- నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్‌పై భాగస్వామ్య పక్షాలతో జులై 4న వర్క్‌షాప్ -- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ ప్రతినిధి, జూన్ 17 (రిపబ్లిక్ న్యూస్)**

ఆరోగ్య ఆంధ్ర సాకారానికి, కాలుష్య రహిత సమాజానికి మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండటం కీలకమని. వినూత్న విధానాలతో విజయవాడ నగరం వాయు కాలుష్యం బారిన పడకుండా సమష్టి కృషి అవసరమని, ఇందుకు భాగస్వామ్య పక్షాలు చేయిచేయి కలపాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జాతీయ శుద్ధ వాయు కార్యక్రమం (ఎన్‌సీఏపీ) అమలుపై సమీక్షించేందుకు విజయవాడ నగర ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం జరిగింది. కాలుష్య నియంత్రణ, విజయవాడ నగరపాలక సంస్థ, రవాణా, పరిశ్రమలు తదితర శాఖలు వాయు నాణ్యతను పెంచేందుకు చేపట్టిన పనులు, వాటిలో పురోగతిపై సమీక్షించి, భవిష్యత్ కార్యాచరణకు మార్గనిర్దేశం చేశారు. నగరం నలువైపులా హాట్‌స్పాట్ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్ల డేటాను ఎప్పటికప్పుడు విశ్లేషించి.. దుమ్మూధూళీ వ్యాప్తి చెందకుండా, గాలిలో పీఎం10 సూక్ష్మ ధూళికణాలను లక్ష్యాల మేరకు తగ్గించే కార్యక్రమాలు పటిష్టంగా అమలయ్యేలా చూడాలన్నారు. 2024-25లో పీఎం 10 సూక్ష్మ ధూళికణాల పరిమాణం 64 '%స్త్ర/ఎ%గా నమోదైందని, దీన్ని బాగా తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కాలుష్య రహిత ప్రయాణానికి వీలుకల్పించేలా రహదారుల నిర్మాణం, పేవ్‌మెంట్ రహదారుల ఏర్పాటు, హరిత విస్తీర్ణం పెంపు,



మెకానికల్ స్వీపర్ల వినియోగం, ఘన వ్యర్థాల నిర్వహణ, కాలువ గట్ల హరిత సుందరీకరణ వంటి చర్యలను ముమ్మరం చేయాలన్నారు.

**ఐటీఎంఎస్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలి:**

సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ ద్వారా వాహనాల సాఫీ ప్రయాణంతో గాలి కాలుష్యం మోతాదును తగ్గించవచ్చని, ఇందుకు ఉపయోగపడే ఇంటెలిజెంట్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఐటీఎంఎస్) పనులను రూ. 5 కోట్లతో చేపట్టడం జరిగిందని. ఈ పనులను త్వరిగతిన పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. ఇష్టానుసారం రోడ్ల వెంబడి వాహనాలు పార్కు చేయకుండా పార్కింగ్ జోన్లు ఏర్పాటు చేయాలన్నారు. బ్యాటరీ వాహనాలతో పాటు పెద్దఎత్తున విద్యుత్, సోలార్ ఈ-రిక్షాలను ప్రోత్సహించాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలో మరిన్ని వెర్టికల్ గార్డెన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. నగరాన్ని ఆదర్శవంతంగా నిలిపేలా ఆక్సిజన్‌పార్కు అభివృద్ధికి చొరవ చూపాలన్నారు. కాలుష్య కారకాలను వెదజల్లే వాహనాలను గుర్తించి, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో వీటీపీఎస్ బూడిద, ఇతర కాలుష్య కారకాలను కట్టడి చేసేందుకు చర్యలు తీసుకోవాలని జెన్‌కో అధికారులకు కలెక్టర్ సూచించారు.

**సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు అడ్డుకట్టవేయండి:**

ఎక్కడా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉపయోగించకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని.. ముఖ్యంగా షాపింగ్ కాంప్లెక్సులు, షాపింగ్ జోన్లు, రైతు బజార్లపై దృష్టిపెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నియంత్రణపై తీసుకున్న చర్యలు, ప్రత్యామ్నాయ మార్గాలపై అన్ని విభాగాలు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. వీధి విక్రేతలకూ అవగాహన కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

సమావేశంలో పీసీబీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి.శ్రీనివాస్, డీసీపీ ఎం.కృష్ణమూర్తి నాయుడు, వీఎంసీ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ప్రాజెక్టులు) పి.సత్యకుమారి, ఏపీఐఐసీ జెడ్ఎం కె.బాబ్జి, వీటీపీఎస్ ఎస్ఈ ఉమామహేశ్వరరావు, ఆర్‌టీవో ఆర్.ప్రవీణ్, జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, డీఎస్‌వో ఎ.పాపారావు, డీపీవో డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ చేసిన సిరివెళ్ల మండలధర్మ ప్రచారక్ నాగ మల్లేశ్వర రెడ్డి.

**పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలలో పాల్గొన్న నాగమల్లేశ్వర రెడ్డి దంపతులు.**



**శిరివెళ్ల, జూన్ 17, రిపబ్లిక్ న్యూస్ :** సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల ఎంపీపీ స్కూల్ నందు దానధర్మా ట్రస్ట్ ఆధ్వర్యంలో 3,4,5, తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ సిరివెళ్ల మండల ధర్మ ప్రచారక్ నాగమల్లేశ్వర రెడ్డి రుక్మిణి దంపతులు చేతుల మీదుగా పుస్తకాలు అందజేయడం జరిగింది. అదేవిధంగా వారి మొదటి వివాహ వార్షికోత్సవ సందర్భంగా అక్కడే చదివే విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంపిణీ, విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దానాధర్మ ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు